# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 230, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) ఆదివారం - 03 - నవంబర్ - 2024


## హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ..
## ఇజ్రాయెల్ దాడుల్లో పొలిటికల్ చీఫ్ హతం



ప్రకటించిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్

కసబ్ మృతిని ధ్రువీకరించిన హమాస్

అతడు తమ పొలిటికల్ చీఫ్ కాదని, లోకల్ గ్రూప్ అధికారి మాత్రమేనని స్పష్టీకరణ

## అమెరికాలో అధ్యక్ష ఎన్నికల హడావుడి..
## ఇప్పటికే ఓటేసిన 6 కోట్ల మంది




ఢిల్లీ : అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల హడావుడి మొదలైంది. నవంబర్ 5 ఎన్నికల కోసం ముమ్మరంగా ఏర్పాట్లు కొన సాగు తున్నాయి. ప్రధాన పోలింగ్‌కు ముందు ముందస్తు ఓటింగ్ ప్రక్రియ ఊపందుకుంది. ఇప్పటి వరకూ దాదాపు ఆరు కోట్ల మంది అమెరికన్లు ముందస్తు ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఓటేసినట్లు తెలిసింది. ఇందులో కొందరు

## 18 మంది 'బంగ్లా' హిందువులపై దేశద్రోహం కేసు ?



: బంగ్లాదేశ్ లో హిందూ సంఘాల నాయకులపై వేధింపులు పెరిగిపోయాయి. దాదాపు 18 మంది హిందూ నేతలపై దేశద్రోహం కేసులు నమోదు చేశారంటూ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఛటోగ్రామ్ నగరంలోని పుండరీక్ ధామ్ ఆలయ కమిటీ అధ్యక్షుడు చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారిపైనా ఈ కేసు నమోదైనట్లు తెలుస్తోంది. అక్టోబరు 25న ఛటోగ్రామ్ నగరంలోని లాల్ దిఘి ఏరియాలో మిగతా 2లో..

# వాళ్లను వదిలి పెట్టను: వైసీపీ నేతలకు
# బాబు వార్నింగ్ ఎన్నికలకు ముందు..

- తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్ట ప్రకారం శిక్షించి తీరుతా
- బెల్టు షాపులు పెట్టే వారు ఒళ్లు దగ్గర పెట్టుకోవా లని సూచించారు
- ఉచిత ఇసుక విషయంలోనూ చంద్రబాబు కొన్ని హెచ్చరికలు చేశారు.
- టీడీపీలో ఉన్న కొందరు దూకుడు నాయకులను ఉద్దేశించి కూడా చంద్రబాబు వార్నింగ్



వైసీపీ నేతలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. "వాళ్లను వదిలి పెట్టను" అని గట్టిగా తేల్చి చెప్పారు. హద్దులు దాటి వ్యవహరించిన ఏఒక్కరినీ వదిలేది లేదన్నారు. ఎన్నికలకు ముందు అనేక రూపాల్లో టీడీపీ నాయకులను ఇబ్బంది పెట్టా రని.. వారిని వదిలి పెట్టబోనని చెప్పారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్ట ప్రకారం శిక్షించి తీరుతామని హెచ్చరించారు. శ్రీకాకు ళంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన - సూపర్ సిక్స్ - అమలు కార్యక్రమ మిగతా..2లో

## రాజులు కూడా ఇలా కట్టుకోరేమో
## : రుషికొండ భవనాలపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



: విశాఖ రుషికొండ ప్యాలెస్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రుషికొండ భవనాలు కళ్లు చెదిరేలా ఉన్నాయని తెలిపారు. ఒక వ్యక్తి విలాసం కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసింది ఇక్కడేనని విమర్శించారు. గుండె చెదిరే వాస్తవాలు బయట పడుతున్నాయన్నారు. రుషికొండ ప్యాలెస్‌కి రూ. రూ. 450 కోట్లు ఖర్చు చేశారని, తొలుత టూరిజం కోసం అన్నారని, ఆ తర్వాత మిగతా 2లో..

## వాళ్లకు మీకు తేడా ఏంటి?..
## ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ శర్మిల విమర్శలు

: దీపం పెట్టామని గఫ్పాలు కొడుతూ విద్యుత్ చార్జీల తో వాతలు పెడుతున్నారని, చార్జీల పెంపు కు నిరసనగా కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందో ళనల కు పిలుపునిస్తున్నామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ శర్మిల అన్నారు. విద్యుత్ చార్జీల సర్దు బాటుపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆమె.. కూటమి ప్రభుత్వం పై హాట్ కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా శర్మిల.. 3 సిలిండర్లు ఉచితం గా ఇస్తూ మిగతా 2లో..



## బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి కావాలంటే ఆ లెక్కలు చూడండి: కేటీఆర్



- బీఆర్ఎస్ పథకాలను స్కాములు అంటూ ప్రచారం చేశారని మండిపాటు
- కేంద్రం లెక్కలు చూసి నిజాలు తెలుసుకోవాలని సూచన
- కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి మారాలని హితవు

# డియర్ ప్రధాని మోదీ గారూ...
# మేమేం చేశామో చూడండి

అమలు సాధ్యం కాని హామీలు ఇవ్వవద్దన్న ఖర్గే

కాంగ్రెస్ ప్రభుత్వాలపై ప్రధాని మోదీ విమర్శలు

తమ ప్రభుత్వంపై మీరు చేసిన విమర్శలు సరికాదన్న సీఎం



హైదరాబాద్ : డియర్ నరేంద్రమోదీ గారూ... అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. మా ప్రభుత్వంపై మీరు చెప్పిన అవాస్తవాలను సరిదిద్దుతున్నానని పేర్కొన్నారు. అమలు చేయలేని హామీలతో కాంగ్రెస్ మిగతా..2లో

## ఐదేళ్లలో మన రోడ్లను చూసి పక్క రాష్ట్రాలు హేళన చేశాయి.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



వైసీపీ పాలనలో రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి

రాష్ట్రంలో రోడ్లను చూసి పక్క రాష్ట్రాల వాళ్లు హేళన చేసే వరకు పరిస్థితి వచ్చింది

ఆంధ్రా ఎస్కోబార్ వచ్చి రోడ్లపై గుంతలు పెట్టి వెళ్లాడని ఎద్దేవా

## నేను ఒక్క ఎన్నికల్లో ఎవరికైనా సలహా ఇస్తే....



- ఏదైనా రాజకీయ పార్టీ లేదా నాయకుడికి సలహాలిచ్చేందుకు పీకే ఫీజు రూ. 100 కోట్లు
- బీహార్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా తన ఫీజును వెల్లడించిన ప్రశాంత్ కిశోర్
- ఇటీవలే జన్ సూరజ్ పేరిట కొత్త పార్టీ పెట్టిన ఎన్నికల వ్యూహకర్త
- నాలుగు చోట్ల తన పార్టీ అభ్యర్థులను నిలబెట్టిన రాజకీయ విశ్లేషకుడు
- బీహార్ ఉప ఎన్నికలు నవంబర్ 13న.. 23న ఫలితాలు



## ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా ప్రజా పాలన: హరీశ్‌రావు

- అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం
- పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి
- తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు

హైదరాబాద్: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇండ్లు ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించినందుకు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని మిగతా 2లో..

# పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులు: కేటీఆర్

ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారన్న మాజీ మంత్రి

పోరాటం తెలంగాణకు కొత్తకాదని.. ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉందన్న కేటీఆర్

ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్దరణకై పోరాడుతామని వ్యాఖ్య



హైదరాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మరోసారి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. మిగతా..2లో

## హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ..
## ఇజ్రాయెల్ దాడుల్లో పొలిటికల్ చీఫ్ హతం

ఢిల్లీ : హమాస్‌ను ఇజ్రాయెల్ దెబ్బ మీద దెబ్బ కొడుతోంది. ఇప్పటికే ఆ సంస్థ చీఫ్ యహ్యా సిన్వర్‌ను మట్టుబెట్టిన ఇజ్రాయెల్ తాజాగా ఆ సంస్థ పొలిటికల్ బ్యూరో చీఫ్‌ను కూడా హతమార్చింది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హమాస్ సీనియర్ అధికారి అయిన ఇజ్ అల్-దిన్ కసబ్‌ను వైమానిక దాడుల్లో హతమార్చినట్టు తెలిపింది. హమాస్ పొలిటికల్ బ్యూరోలో అతడు కీలకంగా ఉన్నట్టు పేర్కొంది. ఐడీఎఫ్ ఇంటెలిజెన్స్, ఇజ్రాయెల్ సెక్యూరిటీ ఏజెన్సీ సమాచారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు వివరించింది. ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడులు అమలు పరిచేందుకు అతడికి అధికారం ఉందని తెలిపింది. కసబ్ సహాయకుడు అయ్‌మన్ అయేష్ కూడా దాడుల్లో హతమైనట్టు ఐడీఎఫ్ పేర్కొంది. హమాస్ కూడా కసబ్ మృతిని ధ్రువీకరించింది. ఆయనతోపాటు మరో అధికారి కూడా మరణించినట్టు తెలిపింది. వారు ప్రయాణిస్తున్న కారుపై ఇజ్రాయెల్ దాడి చేసిందని పేర్కొంది. అయితే, ఇజ్రాయెల్ చెబుతున్నట్టు అతడు హమాస్‌లో అత్యధిక ర్యాంకులో లేడని, కసబ్ స్థానిక గ్రూపు అధికారి మాత్రమేనని వివరించింది. మరోవైపు, లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడిలో 45 మంది మృతి చెందారు.

## అమెరికాలో అధ్యక్ష ఎన్నికల హడావుడి..
## ఇప్పటికే ఓటేసిన 6 కోట్ల మంది

మొదటి పేజి తరువాయి

పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయగా.. మరికొందరు మెయిల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసినట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా ఇటీవలే తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో గత ఓ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. దాదాపు 40 నిమిషాల పాటు క్యూలో నిల్చొని ఓటు వేసినట్లు యూఎస్ మీడియా తెలిపింది.

కమలా హారిస్ %ఎం% ట్రంప్.. గెలుపెవరిదో..?

కాగా, యూఎస్ అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5న జరగనున్నాయి. డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ , రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరిలోకి దిగారు. ఇరువురూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గెలుపే లక్ష్యంగా ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఇక ఇప్పటి వరకూ వెలవడిన ఎన్నికల సర్వేల్లో కమలా హారిస్ గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. అయితే, ముఖ్య రాష్ట్రాలైన జార్జియా, నార్త్ కరోలినాలో హారిస్, ట్రంప్‌ల మధ్య గట్టి పోటీ నెలకొంది. తాజా సర్వే ప్రకారం, జార్జియాలో ట్రంప్‌కు 48 శాతం, హారిస్‌కు 47 శాతం మద్దతు ఉంది. ఇక, నార్త్ కరోలినాలో హారిస్‌కు 48 శాతం, ట్రంప్‌కు 47 శాతం మద్దతు లభించింది. 2008లో డెమోక్రటిక్ అభ్యర్థి ఒబామాకు మద్దతు తెలిపిన నార్త్ కరోలినా, ఆ తరువాత రిపబ్లికన్ అభ్యర్థుల వైపు మొగ్గుచూపుతోంది. జార్జియాలోనూ గత ఎన్నికలలో గట్టి పోటీ ఉండగా, చివరకు 2020లో బైడెన్ కేవలం 1 శాతం మెజారిటీతో గెలిచిన విషయం గమనార్హం.

ఇప్పుడు గెలిచినా.. వచ్చే ఏడాదే ప్రమాణ స్వీకారం..!

ఇక నవంబర్ 5న ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వచ్చే ఏడాది జనవరిలోనే ప్రమాణ స్వీకారం చేయనున్నారు. విజయం సాధించిన 11 వారాల తర్వాతే వారు ప్రమాణ స్వీకారం చేస్తారు. అయితే, తొలుత నవంబర్‌లో ఎన్నికైన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం మార్చి 4వ తేదీన జరిగేది. ఇందు కోసం దాదాపు నాలుగు నెలల సమయం పట్టేది. అమెరికాలో 'గ్రేట్ డిప్రెషన్' సందర్భంగా ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నిక నుంచి ప్రమాణ స్వీకారానికి మధ్యలో ఉన్న గ్యాప్‌ను మూడు నెలలకు కుదించారు. ఇందుకోసం 1933లో సవరణను తీసుకొచ్చారు. దాని ప్రకారం నవంబర్‌లో ఎన్నికైన అధ్యక్షుడు జనవరి 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తారు.

## 18 మంది 'బంగ్లా'
## హిందువులపై దేశద్రోహం కేసు ?

మొదటి పేజి తరువాయి

హిందూ సంఘాల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. హిందువుల పై వేధింపులు, దాడులకు సంబంధించిన కేసుల విచారణకు ప్రత్యేక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. మైనారిటీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. అయితే అక్టోబరు 25వ తేదీనే లాల్ దిఘి ఏరియాకు 2 కి.మీ దూరంలోని మరో ఏరియాలో కొందరు యువకులు హల్‌చల్ చేశారు.బంగ్లాదేశ్ జాతీయ పతాకం ఉన్న పోల్‌కు.. దాని కంటే ఎక్కువ ఎత్తులో కాషాయ పతాకాన్ని కట్టారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీని ఆధారంగా ఆ రోజు నిరసన తెలిపిన హిందూ సంఘాల నాయకుల్లో 38 మందిపై దేశ ద్రోహం కేసును నమోదు చేయాలంటూ స్థానిక పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదు ఆధారంగా 18 మందిపై దేశ ద్రోహం కేసును నమోదు చేశారనే ప్రచారం జరుగుతోంది. మిగతా 20 మందిలో పలువురిపై ఈ కేసును నమోదు చేస్తారని అంటున్నారు. వాస్తవానికి నేరుగా దేశ ద్రోహం కేసును నమోదు చేసే అధికారం బంగ్లాదేశ్ పోలీసులకు లేదు. అందుకోసం దేశ హోంశాఖ ఉన్నతాధికారుల అనుమతిని పొందాల్సి ఉంటుంది. ఇక కాషాయ పతాకాన్ని యువకులు కట్టిన వ్యవహారంతో తమ సంబంధం లేదని చిన్మయ్ కృష్ణదాస్ స్పష్టం చేశారు. తమ నిరసన స్థలం.. జెండాలు కట్టిన ప్రదేశం చాలా దూరంలో ఉన్నాయని తేల్చి చెప్పారు.

## రాజులు కూడా ఇలా కట్టుకోరేమో
## : రుషికొండ భవనాలపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

రాష్ట్రపతి, ప్రధాని కోసమని చెప్పారని గుర్తు చేశారు. ప్రధాని రాష్ట్రపతి ఎప్పుడూ ఇలాంటి ప్యాలెస్‌లు కోరుకోలేదని తెలిపారు. రూ. 36 లక్షలు పెట్టి బాత్ టబ్ చేయించారన్నారు. "7 బ్లాకులలతో విలావంతమైన భవనాలు కట్టారు. రుషికొండలో 18 ఎకరాల్లో భవనాలు నిర్మించారు. విలాసం కోసం ఇష్టానుసారంగా వ్యవహరించారు. ఎటు నుంచి చూసినా సముద్రం కనిపించేలా కట్టారు. రాజులు కూడా ఇలాంటివి కట్టుకోలేదేమో. వైట్ హౌస్, రాష్ట్రపతి భవన్‌లోనూ ఇంత విలాసం లేదు. ఒకప్పుడు రాజులు విలాసవంతమైన భవనాలు కట్టుకునేవాళ్లు. కోర్టులు, కేంద్రాన్ని మభ్య పెట్టి నిర్మాణాలు చేపట్టారు. విచారణ చేపడితే అన్ని బయటకు వస్తాయి. పేదల పేర్లు చెప్పి విలాసవంతమైన భవనాలు కట్టారు. ఈ భవనాలకు పెట్టిన ఖర్చు రూ. 500 కోట్లను రోడ్లకు పెట్టి ఉంటే గుంతలు ఉండేవి కాదు. రుషికొండ భవనాలను వీడియో తీసి ప్రజలకు అందిస్తాం. భవనాల్లోకి వారిని అనుమతిస్తాం. ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటాం" అని చంద్రబాబు పేర్కొన్నారు

## వాళ్లకు మీకు తేడా ఏంటి?..
## ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ శర్మిల విమర్శలు

మొదటి పేజి తరువాయి



పేద కుటుంబాల్లో దీపం పెట్టామని గప్పాలు కొట్టుకుంటున్న కూటమి సర్కార్... విద్యుత్ సర్దుబాటు చార్జీలతో మరో వైపు వాతలు పెడుతోందని ఆరోపణలు చేశారు. "ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అంటే" ఇదేనని ఎద్దేవా చేశారు. ఉచిత సిలిండర్ల పథకం కింద ఏడాదికి ఇచ్చేది రూ. 2685 కోట్లు.. ప్రజల దగ్గర నుంచి కరెంటు బిల్లుల రూపంలో ముక్కుపిండి అదనంగా వసూలు చేసేది రూ. 6వేల కోట్లు అని, ఇంకా రూ. 3వేల కోట్లు ప్రజలపైనే అధనపు భారం పడుతుందని చెప్పారు. అంతేగాక దీపం-2 కింద వెలుగులు పక్కన పెడితే.. కరెంటు బిల్లుల రూపంలో కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం నింపేది కారు చీకట్లేనని విమర్శలు చేశారు. అలాగే గత వైసీపీ చేసిన పాపమే ఇదని, ఈ ప్రభుత్వానికి సంబంధం లేదని, బిల్లుల వసూళ్లకు అనుమతి ఇచ్చింది ఏపీఈఆర్సీ తప్పు.. మేము కాదని, చెప్తున్నవి కుంటి సాకులు తప్ప మరోటి కాదన్నారు. గత ప్రభుత్వం 9 సార్లు చార్జీలు పెంచిందని, తాము అధికారంలోకి వచ్చాక.. ఒక్క రూపాయి కూడా అదనపు భారం మోపమని, అవసరం అయితే 35 శాతం చార్జీలు తగ్గిస్తామని హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇక వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో 9 సార్లు చార్జీలు పెంచితే, మీరూ మొదలుపెట్టారు కదా.. మీకు వాళ్లకు తేడా ఏంటని ప్రశ్నించారు. అలాగే ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రూ. 35 వేల కోట్లు ప్రజలపై భారం మోపితే, మీరు కూడా భారం మోపడం మొదలు పెట్టారు.. మీకు వాళ్లకు తేడా ఏంటని నిలదీశారు. ఆరు వేల కోట్లు ప్రజలపై మోపడం భావ్యం కాదని, బీజేపీ కి మద్దతు ఇస్తున్నారు కదా.. సాయం తీసుకొచ్చి, ప్రభుత్వమే ఈ భారం మోయాలని చెప్పారు. ప్రజలపై సర్దుబాటు చార్జీల భారాన్ని మోపినందుకు నిరసనగా ఈ నెల 5 న ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు శర్మిల పిలుపునిచ్చారు.

## వాళ్లను వదిలి పెట్టను: వైసీపీ నేతలకు బాబు వార్నింగ్ ఎన్నికలకు ముందు..

మొదటి పేజి తరువాయి



బహిరంగం సభలో చంద్రబాబు మాట్లాడారు. ఎన్నికలకు ముందు.. అనేక మంది టీడీపీ బాధితులు ఉన్నారని, వారందరికీ పార్టీ అండగా ఉంటుందన్నారు. తమ్ముళ్లకు కూడా.. ఇదేసమయంలో టీడీపీలో ఉన్న కొందరు దూకుడు నాయకులను ఉద్దేశించి కూడా చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. అయితే ఎవరి పేరును ప్రస్తావించకుండానే ఆయన హెచ్చరికలు చేయడం గమనార్హం. బెల్టు షాపులు పెట్టే వారు ఒళ్లు దగ్గర పెట్టుకోవా లని సూచించారు. బెల్టు షాపులు పెట్టి.. ప్రజలనుదోచుకునేవారి విషయంలో తాను కూడా బెల్టు తీస్తానని ఆయన వార్నింగ్ ఇచ్చారు. అదేవిధంగా ఉచిత ఇసుక విషయంలోనూ చంద్రబాబు కొన్ని హెచ్చరికలు చేశారు. ఇసుక విషయంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే.. పీడీ యాక్టు నమోదు చేయించి అరెస్టు చేయిస్తామని తేల్చి చెప్పారు. ప్రతి విషయంలోనూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విశాఖ కూడా రాజధానే! విశాఖ పట్నం కూడా రాజధానేనని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే.. ఆర్థిక రాజధానిగా దీనిని డెవలప్ చేయనున్నట్టు చెప్పారు. దీనికి సంబంధించి ఇప్పటికే పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. గతంలో తీసుకువచ్చిన పెట్టుబడులు.. వైసీపీ హయాంలో నేతల బెదిరింపులతో వెళ్లిపోయాయని అన్నారు. ఇప్పుడు మళ్లీ వారిని పిలుస్తున్నట్టు చెప్పారు. రాజధాని అమరావతికి కేంద్రం సహకరిస్తోందని, నిర్మాణాలను త్వరలోనే ప్రారంభిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. విశాఖకు అభయం విశాఖపట్నం స్టీలు ప్లాంటును ప్రైవేటీకరణ కాకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. దీనిపై పట్టుదలతో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. కేంద్రంతో చర్చలు జరుపుతున్నామన్నారు. విభజన హామీలలో కీలకమైన.. విశాఖ రైల్వే జోన్‌కు రెండు మూడు రోజుల్లో భూమి పూజ చేయనున్నట్టు చెప్పారు. ఇక, శ్రీకాకుళంపై ఈ సందర్భంగా చంద్రబాబు వరాల జల్లు కురిపించారు. త్వరలోనే విమానాశ్రయాన్ని నిర్మించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేసి.. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామన్నారు.

## డియర్ ప్రధాని మోదీ గారూ... మేమేం చేశామో చూడండి

మొదటి పేజి తరువాయి



చాలాచోట్ల ప్రజల ముందు దోషిగా నిలబడిందని, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో అభివృద్ధి కుంటుపడి ఆర్థిక పరిస్థితి దిగజారిందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. ఈ విమర్శలపై సీఎం స్పందించారు. తెలం గాణ రాష్ట్రంపై, మా ప్రభుత్వంపై మీరు చేసిన ప్రకటన సరికాదని, మీ విమర్శల్లో వాస్తవిక లోపాలు ఉన్నాయని, అందుకే నేను వాస్తవాలు మీ ముందు ఉంచుతున్నానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనతో అందరూ ఇబ్బంది పడ్డారని, గత ఏడాది డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణలో అందరిలోనూ సంతోషం వెల్లివిరిసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు హామీలను అమలు చేశామని వెల్లడించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల కవరేజీని అమలు చేశామన్నారు. గత పది నెలల కాలంలో తెలంగాణలో 101 కోట్లకు పైగా మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగిం చుకున్నారని, తద్వారా వారు రూ. 3,433.36 కోట్లు ఆదా చేసుకున్నట్లు పేర్కొన్నారు.రైతులకు భరోసా ఇచ్చే క్రమంలో రైతు రుణమాఫీని అమలు చేశామన్నారు. దీంతో రాష్ట్రంలోని 22,22,365 మంది రైతులు అప్పులు లేకుండా రాజులా జీవిస్తున్నారని తెలిపారు. రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, ఇప్పటికే రూ. 18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని పేర్కొన్నారు.ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం కేవలం రూ. 500కే గ్యాస్ సిలిండర్ వస్తుందని పేర్కొన్నారు. ఈ గ్యాస్ సిలిండర్ల ద్వారా 42,90,246 మంది లబ్ధి పొందినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని... ఇలా వచ్చిన కొన్నిరోజుల్లోనే ఏ బీజేపీ ప్రభుత్వం సాధించని రికార్డ్ సాధించాం అని పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులకు చేసే కేటాయింపులు 40 శాతానికి పైగా పెంచామన్నారు. నిర్లక్ష్యానికి గురైన మూసీ పునరుజ్జీవానికి తాము అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. నదులు, చెరువులను తాము రక్షిస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఒక్క అంగుళం చెరువు కూడా ఆక్రమణకు గురి కాలేదన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధత కలిగి ఉన్నామని పేర్కొన్నారు. 11 నెలల కాలంలో బీఆర్ఎస్ చీకటి కోణాన్ని అంతం చేశామన్నారు. ఇప్పుడు తెలంగాణ ఉదయించిన సూర్యుడిలా ప్రకాశిస్తోందని పేర్కొన్నారు.కాగా, ఆర్థికంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వవద్దని, బడ్జెట్‌కు అనుగుణంగా మనం హామీలు ఇవ్వాలని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తమ పార్టీ రాష్ట్ర యూనిట్లకు సూచించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాలపై విమర్శలు గుప్పించారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.

## బీఆర్ఎస్ హయాంలో జరిగిన
## అభివృద్ధి కావాలంటే ఆ లెక్కలు చూడండి: కేటీఆర్

హైదరాబాద్ : గత పదేళ్ల కాలంలో తెలంగాణలో ఎంతో అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసి బుద్ధి తెచ్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను స్కాములు అంటూ దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. కేంద్రం లెక్కలు చూశాక అయినా అసలు నిజం తెలుసుకోవాలని పేర్కొన్నారు. కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని... అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలన్నారు. పంటల దిగుబడితో పాటు పశుసంపదలోనూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనా కాలంలో పండుగ కనిపించిందన్నారు. కులవృత్తులకు కేసీఆర్ ప్రభుత్వం కొండంత అండగా నిలిచిందన్నారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. మన రాష్ట్రంలోని డిమాండ్‌కు అనుగుణంగా మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. కేసీఆర్ ప్రతి ఆలోచన వెనుక సుదీర్ఘ అధ్యయనం ఉందన్నారు. కేసీఆర్ లక్ష్యం మేరకు ఆరోగ్య తెలంగాణ నిర్మాణం చేశామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గొర్రెలు, చేప పిల్లల పంపిణీని నిలిపివేసిందని విమర్శించారు. తద్వారా కుల వృత్తులను రూపుమాపే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.

## నేను ఒక్క ఎన్నికల్లో ఎవరికైనా సలహా ఇస్తే....

ఢిల్లీ : ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఎన్నికల వ్యూహకర్తగా ఏదైనా రాజకీయ పార్టీ లేదా నాయకుడికి సలహా లిచ్చేం దుకు ఎంత ఫీజు తీసుకుంటారనే ఉత్సుకత అంద రికీ ఉండే ఉంటుంది. ఆయన సలహాలతో ఎన్నో పార్టీలు ఎన్ని కల్లో విజయం సాధించడం, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ డం జరిగాయి. అందుకే ఆయన ఎన్నికల వ్యూహానికి తిరుగుండదు అనేది చాలా మంది అభిప్రాయం. అయితే, తాజాగా తాను ఏదైనా రాజకీయ పార్టీ లేదా నాయకుడికి సలహాలిచ్చేందుకు ఎంత తీసుకుంటారనే వివరాలను ఆయన స్వయంగా వెల్లడించారు. రూ. 100 కోట్లకు పైగా తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. బీహార్‌లో జరగనున్న ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కిశోర్ తన ఫీజు వివరాలను వెల్లడించారు. బెలగంజ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికల ప్రచారాలకు ఎలా నిధులు సమకూరుస్తారో చెప్పాలని ప్రజలు తనను తరచుగా అడుగుతారని ఆయన పేర్కొన్నారు. వాటికి సమాధానంగా ఇప్పుడిలా తన ఫీజు వివరాలను ప్రశాంత్ కిశోర్ వెల్లడించారు. "వివిధ రాష్ట్రాలలో పది ప్రభుత్వాలు నా వ్యూహాలపై నడుస్తున్నాయి. నా ప్రచారానికి టెంట్లు, పందిరి వేయడానికి నా దగ్గర డబ్బు సరిపోదని మీరు అనుకుంటున్నారా? నేను ఒక్క ఎన్నికల్లో ఎవరికైనా సలహా ఇస్తే.. నా ఫీజు రూ. 100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువే. నేను అలాంటి ఒక ఎన్నికల సలహాతో నా ప్రచారానికి నిధులు సమకూర్చుకోగలను" అని ఆయన చెప్పుకొచ్చారు. బీహార్‌లోని నాలుగు అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఉప ఎన్నికలకు జన్ సూరజ్ అభ్యర్థులను నిలబెట్టారు. బెలగంజ్ నుంచి మహ్మద్ అమ్జాద్ జన్ సూరజ్ పార్టీ అభ్యర్థిగా ఉంటే.. ఇమామ్‌గంజ్ నుంచి జితేంద్ర పాశ్వాన్, రామ్‌గఢ్ నుంచి సుశీల్ కుమార్ సింగ్ కుష్వాహా, తరారీ నుంచి కిరణ్ సింగ్ బరిలో ఉన్నారు. నవంబర్ 13న ఉప ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 23న ఫలితాలు వెల్లడవుతాయి.

## ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల
## గొంతు నొక్కడమేనా ప్రజా పాలన: హరీశ్‌రావు

మొదటి పేజి తరువాయి

రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజా పాలన అంటే ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. తమ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

కేసులకు భయపడం.. : - కాంగ్రెస్ ప్రభుత్వం తనపై తన కుటుంబ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో 60, 70 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్టు తెలిసిందని ఏ ఒక్కరూ భయపడవద్దని మీకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. వరద భాస్కర్ ఇంటికి పోతే అతనిని పోలీస్ వాళ్లు కొట్టారని బాధపడితే అడుగుదామని పోతే సీఐ లేరంటే కింద కూర్చున్నాం.. దానికి కూడా కేసు నమోదు చేసారా అంటూ ప్రశ్నించారు. కూలగొట్టిన దివ్యాంగుల ఇండ్లను కట్టివ్వమని కోరినం అదికూడా తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పన్నపల్లి బ్రిడ్జి నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేశాం, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పెద్ద దవాఖాన నిర్మాణం చేశాం. వీటిపై అసత్య ప్రచారాలతో ఎన్నికల్లో ఓడించారు. ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదల పక్షాన అడుగుతున్న వారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు. ఇప్పుడు మీరు పెట్టే కేసులకు బెదిరిపోతామా.. మీ బండారాన్ని బయటపెట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారులు, పోలీసులు కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

### పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులు: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తుందని ఫైర్ అయ్యారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామన్నారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తోందని దుయ్యబట్టారు.

## ఐదేళ్లలో మన రోడ్లను చూసి
## పక్క రాష్ట్రాలు హేళన చేశాయి.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



అమరావతి : ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రోడ్లను చూసి పక్క రాష్ట్రాలు హేళన చేశాయని సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ అనకాపల్లి జిల్లా వెన్నెలపాలెంలో రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుంతలు లేని రోడ్లే తమ ప్రభుత్వ అభిమతమని అన్నారు. వైసీపీ పాలనలో రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని ఆరోపించారు. మరికొన్ని చోట్ల ప్రమాదకరమైన గోతులు చేశారని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో రోడ్లను చూసి పక్క రాష్ట్రాల వాళ్లు హేళన చేసే వరకు పరిస్థితి వచ్చిందని అన్నారు. రహదారుల కోసం గత ఐదేళ్లలో రూ. వెయ్యి కోట్లు కూడా గత ప్రభుత్వం ఖర్చు చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. ఏ ప్రాంతంలోనైనా రోడ్లు ఉంటనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. రహదారులు బాగుంటేనే పరిశ్రమలు వచ్చి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ఆంధ్రా ఎస్కోబార్ వచ్చి రోడ్లపై గుంతలు పెట్టి వెళ్లాడని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లపై నాట్లు వేయడం.. చేపలు పట్టిన పరిస్థితులు చేశామని అన్నారు. రాష్ట్రంలో కావాల్సింది సమగ్ర అభివృద్ధి అని.. సంక్రాంతి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపై ఒక్క గుంత కూడా ఉండకుండా చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో స్వేచ్ఛగా నవ్వుకున్న పరిస్థితులు కూడా లేవని.. నేడు ప్రజలంతా సుఖ సంతోషాలతో బతుకుతున్నారని తెలిపారు. దేశం శరవేగంగా దూసుకెళ్తున్న సమయంలో రాష్ట్రంలో రోడ్లు ఇలా ఉండటానికి కారణం జగనే అని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు రూ. లక్ష కోట్ల మేర బకాయిలుకి ప్రభుత్వ పెట్టి వెళ్లారని.. రూ. 10 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని తెలిపారు. చివరి కార్యాలయాల ను తాకట్టు పెట్టి అప్పులు చేశారని మండిపడ్డారు. విశాఖ లో 52 ఎకరాల్లో రైల్వే జోన్ కు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. రూ. 2,500 కోట్లతో అమరావతి రైల్వే లైన్ ప్రారంభించబోతున్నామని పేర్కొన్నారు. విశాఖ నుంచి అమరావతి కి 2 గంటల్లో చేరుకునేలా బుల్లెట్ ట్రైన్ కు నాంది పలకబోతున్నామని తెలిపారు. రాష్టంలో మౌలిక సదుపాయాలు పెంచి అభివృద్ధిని పరిగెత్తిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

# జోరు సాగుతున్న పరవాడ మండలంలో జోరుగా బెల్ట్ షాపులు

### వైన్ షాపులు వారు డిపార్ట్మెంట్ అధికారులకు జేబులు నింపుతున్నారు అందుకే కనీసం పట్టించుకోవడం లేదు.

### ప్రభుత్వం చెప్పిన మాటలు పెడచెవిన పెడుతున్న వైన్ షాపుల యజమానులు

### నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో హెూరా రా హెూరీగా బెల్ట్ షాపులు.. ఉదయాన్నే మద్యం అమ్మకాలు... పరవాడ మండలంలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో సామాన్యులు పనికి పోకుండా ఈ బెల్ట్ షాపుల దగ్గరే చిందులు వేస్తున్నారు. వాళ్ళ ఫ్యామిలీని తీవ్ర ఇబ్బంది పెడుతున్నారు. ఇదేనా కూటమి ప్రభుత్వాన్ని తీరు ఇదేనా అని కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. కొంతమంది కుటుంబాలు కూడా వీధిన పడుతున్నాయి. పరవాడ మండలంలో బెల్టు షాపుల దందా '.. ఆరు కాసులు'గా తయారైంది. ఈ దందా దర్జాగా సాగుతోంది. పరవాడ పోలీస్ స్టేషన్ పరిధి కానించి సినిమా హాల్ సెంటర్ పరవాడ మండలంలో అలాగే పరవాడ గ్రామంలో మరియు మండల రెవెన్యూ తాసిల్దార్ సమీపంలో హెూరా హెూరేగా బెల్ట్ షాపులు... నేరుగా వైన్ షాపులు వారే బెల్ట్ షాపుల వారికి విక్రయిస్తున్నారు. ప్రతి ఒక్క వైన్స్ ఉదయం 10 గంటల వరకు వేచి ఉండాలి. కానీ బెల్ట్ షాప్ మాత్రం ఉదయం రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా సాగుతున్నాయి. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పిన నిబంధనలుపక్కన పెట్టేసి ఇష్టసారంగా బెల్టు షాప్ లో అమ్మకాలు జరుపుతున్నారు. ఎక్కడపడితే అక్కడ మద్యం విక్రయించరాదని ఆదేశాలున్నాయి. ఆదేశాలను పక్కన పెట్టేశారు. పరవాడ గ్రామంలో బెల్ట్ షాప్ మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో బెల్టు షాపులు అందుబాటులో ఉండడంతో మరి ఎక్కువగా డబ్బులు సంపాదిస్తున్న అమ్మకం దారులు దీనిలో వాటా కూడా అధికారులకి ఇవ్వడంతో పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఉదయాన్నే బెల్టు షాపులకు అనేక మంది మద్య అమ్మకాలు సాగుతున్నాయి. పేరుకు కిరాణ దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. పరవాడ మండల గ్రామాల్లో రాత్రయితే ఇక్కడ ఒక పండుగ వాతావరణంలా కనబడుతుంది చుట్టు పక్కల ఉన్న వారు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంకా గ్రామం లోపలికి వెళ్తే కిరాణ దుకాణాల్లో, సొంత ఇళ్లల్లో పెద్ద పెద్ద ఫ్రిడ్జులు పెట్టుకొని మరీ కనిపిస్తాయి. గ్రామాల్లో కిరాణ దుకాణాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తూ జనాల దగ్గర బాగానే డబ్బులు సంపాదిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇంచుమించూ పరవాడ గ్రామంలో మద్యం దుకాణాలు ఊరంతా ఉన్నాయి. ఇక్కడ యువత పూర్తిగా మద్యం మత్తులో బానిసలై బంగారు భవిష్యత్తుని కోల్పోతున్నారు. యువతే నేటి ప్రపంచానికి పునాది అనే పదానికి పూర్తిగా విరుద్ధంగా యువత మద్యం మత్తులో ఊగుతున్నారని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. వైన్స్ యాజమాన్యం మాత్రం మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పడేలా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బెల్టు షాపులను కట్టడి చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా గౌసేపాక్ జెండా ఊరేగింపు



సిద్ధవటం, మండల విలేకరి – జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని ఎగువపేట మైనార్టీ కాలనీలో వెలసిన మహబూబ్ సుభాని దర్గా నుండి జెండా గౌస్ బాషా ఆధ్వర్యంలో ఊరేగింపు



బయలుదేరి చాందినితో పాటు గంధం కూడా ఊరేగింజరిగింది, సిద్ధవటం పోలీస్ స్టేషన్ మలుపులో నుండి ఎగువపేట ఖాదరవల్లి దర్గా వరకు జెండా, ఊరేగింపు జరిగింది, అనంతరం జండా దర్గా చేరుకొని దర్గాలో ఫాతిహా చేసి భక్తులందరికీ అన్న ప్రసాదాలు సమర్పించారు ఈ జెండా కార్యక్రమానికి ఎగువపేట మైనారిటీ కాలనీ మహిళలు భారీగా పాల్గొని దర్శనములు చేసుకు నీ ముక్కులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీనాయకులు ఖాజా పీర్, కమిటీ సభ్యులు ఆరిఫ్, జాఫర్, గౌస్ మోదిన్, అమీర్ భాష, అహమ్మది, హైదర్, మస్తాన్, మరి కొందరు పాల్గొన్నారు.

# ప్రకృతి వనరుల విక్రయ కేంద్రం



కంచిలి, మండల రిపోర్టర్ – లోళ్ళ శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): సోంపేట డివిజన్ కంచిలి మండలం పెద్దపాత్రపడ గ్రామంలో ప్రకృతి వనరుల విక్రయ కేంద్రం ను ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఆర్ రేవతి చేతుల మీదుగా షాప్ ను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ షాప్ యజమానితో ఏ ఏ వనరులు లభిస్తాయని అడిగి తెలుసుకోవడం జరిగింది.అక్కడి రైతులతో కాషాయాల గ్రోత్ ప్రమోటర్స్, గనజీవామృతం మరియు రబీ డ్రై సోయింగ్ పంటల గురించి రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ శివాజి, మెంటెర్ టి. లోహిదాద్, మండల యాంకర్ టి. శివానందం, ఎల్ టు ఎస్ కామరాజు, అంపురం యూనిట్ ఐసీఆర్పీస్ లీడ్ ఫార్మర్స్ మరియు రైతులు హాజరైయ్యారు.

## వాటర్ ట్యాంక్ పైపులు మరమ్మతులు చేపట్టండి

## ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ ఉపాధ్యక్షులు కే. కృష్ణం నాయుడు





విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో. (శుభోదయం న్యూస్):అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన, వాడ చీపురుపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న(బుర్రు మామిడి చెట్టు జంక్షన్) సైకిల్ షాప్, చికెన్ కొట్టుకు మధ్యలో భూగర్భంలో ఉన్న వాటర్ ట్యాంక్ పైపులు తుప్పు పట్టి పగిలిపోయినందున, వాటర్ ట్యాంక్ నుండి గ్రామాల వీధి కులాయిలకి వెళ్లే పెద్ద లైను వాటర్ పైపులు లీకేజీ అవడం వల్ల నిత్యం వాటర్ వృధాగా పోతుంది, ఈ వాటర్ పైపులైను లీకేజీ సమస్య సుమారు మూడు నెలల నుండిఉంది, దీనివలన ఆ రోడ్డు ప్రాంతం అంతా త్రాసు కట్టి, వాహనాల మీద వెళ్లే వారు కూడా జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారు, నడుచుకొని వెళ్లే పాదరక్షకులు అయితే మాత్రం నిత్యంజారి పడుతూనే ఉన్నారు, కిరాణా షాపులకి వెళ్లే మహిళలు కూడా చాలామంది జారిపడి గాయాల ఫాలో అవుతున్నారు, ఈ వాటర్ లీకేజీ సమస్య, చీపురుపల్లి పంచాయతీ సర్పంచ్, మండల ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సచివాలయం సిబ్బంది, ఉమ్మడి కూటమి ప్రభుత్వ పరిపాలన అధికారులు నాయకులు, ఆ ప్రాంతానికి సంబంధించిన వార్డు నెంబర్స్, ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా, వాటర్ లీకేజీ సమస్య పరిష్కరించి, వెంటనే పైపులైన్లు మరమ్మతు చేయించి, ప్రజలు ఆ ప్రాంతంలో జారి పడకుండా, తగిన చర్యలు ప్రభుత్వం తీసుకొని, బీసీ ఉపాధ్యక్షులు కే కృష్ణం నాయుడు తెలిపారు.

## భూ - కుంభ కోణాలపై చర్యలు తీసుకోవాలి - ప్రభుత్వ భూములు కాపాడాలి



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో.( శుభోదయం న్యూస్ ): విశాఖపట్నంలో నగరం చుట్టుపక్కల మండలాల్లో గతంలో జరిగిన ప్రభుత్వ భూముల కుంభకోణాల బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని – సంబంధిత భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు వారికి శనివారం పరవాడలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ , ఆర్టిఐ కార్యకర్త చిప్పాడ రామారావు ఈ వినతి పత్రం సమర్పించారు. రోడ్లకు మరమ్మత్తులు, గుంతలు పూడ్చే కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం ప్రారంభించడంలో భాగంగ స్థానిక పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద శనివారం రోడ్లకు గుంతలు పూడ్చే కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు వారు హాజరైన సందర్భంగా ఈ వినతి పత్రం సమర్పించారు. ఆర్టిఐ కార్యకర్త చిప్పాడ రామారావు మాట్లాడుతూవిశాఖపట్నం నగరం చుట్టుపక్కల గల 11 మండలాల్లో చోటు చేసుకున్న భూ – కుంభకోణాలలో భాగంగా పరవాడ మండలం కూడా ఉండడంతో ఈరోజు వినతిపత్రం ఇవ్వడమైనదని తెలిపారు. సిట్ 2017 , మరియు సిట్ 2019 పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు భూ – కుంభకోణాలపై విచారణకు ఆదేశిస్తూ జారీచేసిన జీవో లను అనుసరించి సంబంధిత విచారణ బృందాలు వారు ప్రభుత్వానికి నివేదికను సమర్పించి ఉన్నారని తెలిపారు. సంబంధిత విచారణ నివేదికలు కావాలని కోరుతూ ఆర్టిఐ ద్వారా విశాఖపట్నం జిల్లా ఉన్నతాధికారులను కోరినప్పటికీ తమ కార్యాలయంలో లభ్యముగా ఉన్నట్లు జీవో నెంబర్లతో సమాచారం ఇచ్చి చేతులు దులుపుకున్నారని – సంబంధిత విచారణ పూర్తి నివేదికలు తమ కార్యాలయంలో లభ్యముగా లేవని తిరుగు సమాధానం ఇచ్చారని తెలిపారు. వీటిపై ప్రభుత్వం వారు తగు చర్యలు తీసుకోవాలని, భూముల రీ సర్వేలో జరిగిన తప్పిదాలను సరిచేసి రైతులకు న్యాయం చేయాలని, నీటి ప్రవాహ భూములు, చెరువులు, కొండలు, వాగు భూముల పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో కోరారు.

## రోడ్ల పరమ్మతులకు శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి చంద్రబాబు

## పరవాడ సినిమా హాల్ జంక్షన్ లో కార్యక్రమాన్ని ప్రారంభించిన చంద్రబాబు





విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో. (శుభోదయం న్యూస్ ): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన. పరవాడ గ్రామం పరవాడ సినిమా హాల్ జంక్షన్ లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన చంద్రబాబు నాయుడు ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఏర్పాటు కావాలి.. 5 ఏళ్లు నుంచి తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు .. రాష్ట్రానికి ప్రమాదమైన గోతులు .. నరకానికి కేరాఫ్ అడ్రస్ గా రాష్ట్ర రోడ్లు మార్చారు అని దుయ్యబట్టారు.. వెయ్యి కోట్లు మాత్రమే ఈ 5 ఏళ్లలో ఖర్చు పెట్టాడు అంటే పరాకాష్ట.. రోడ్ల మీద డెలివరీలు అయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.. రోడ్లు బాగుంటే పరిశ్రమలు వస్తాయి.. ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.. గుంతలు పడ్డ రోడ్లు ప్రయాణం ప్రాణాలతో చెలగాటం.. రోడ్డు ప్రమాదాలతో నిత్యం సమస్యలే.. రోడ్లు బాగుంటే రైతు పండించే పంటకు గిట్టుబాటు వస్తుంది, దళారులు దోచుకొకుండా ఉండి వ్యాపారాలు బాగుంటాయి .. జనవరి కల్లా రోడ్లు గుంతలు పూడ్చి వేయాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు సీఎం




చంద్రబాబు..గుంతలు రోడ్లో చేపలు పట్టుకునేలా చేశారు అని సెటైర్లు వేశారు చంద్రబాబు.. రౌడీ రాజకీయాలు వద్దు అభివృద్ధి కావాలి.. బురద లేని రోడ్లు వేసే బాధ్యత మాది, మళ్ళీ ఆ రాక్షసుడిని రానివ్వకుండా చేసే బాధ్యత మీది.. రోడ్లు బాగోలేక బస్సులను కూడా రద్దు చేసిన పరిస్థితి వచ్చింది.. మళ్ళీ మంచి రోజులు వచ్చాయి.. ఈ గ్రామం నుండి మొదలు.. ఈ రోజు విజయనగరంలో ప్రోగ్రామ్ ఉంది కానీ ఇక్కడకి వచ్చాను.. వచ్చినపుడు పరదాలు కట్టుకొచ్చానా, చెట్లు నరికించానా.. ప్రజలు గెలవాలంటే %చీణూ% ను గెలిపించాలని అడిగాను.. 90% మెజారిటీతో గెలిపించారు.. రాష్ట్రానికి ఎప్పుడు అయితే పన్నులు వస్తాయో అభివృద్ధికి ఖర్చు పెట్టడానికి తొద్పడతాయి అన్నారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసేసాడు.. గత పాలకుల చేష్టలకు సమర్థవంతమైన అధికారులు నిర్వీర్యం అయిపోయారు.. గాడి తప్పిన అన్ని వ్యవస్థలను మళ్ళీ తిరిగి గాడిలో పెట్టడమే మా లక్ష్యం అన్నారు సీఎం.. 5 ఏళ్లలో అన్ని రోడ్లు ఎలా అభివృద్ధి చేయాలో స్పష్టమైన అవగాహనతో మీ ముందుకు వస్తాం.. 76 వేల కోట్ల రూపాయలు తో నేషనల్ హై వే పనులు అవుతున్నాయి.. రెండున్నారేళ్లలోనే పూర్తి చేయాలని ఆదేశించాం అన్నారు.

## రహదారులతో గ్రామాలకు మహర్దశ- ఎమ్మెల్యే ఇంటూరి



లింగసముద్రం, రిపోర్టర్ – కే సురేష్, (శుభోదయం న్యూస్) : రహదారుల అభివృద్ధితోనే గ్రామాల అభివృద్ధి ముడిపడి ఉందని అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు అన్నారు. శనివారం మేదరమెట్ల పాలెం పంచాయితీ లోని బస్సు షెల్టర్ వద్ద నుంచి పెదపవని గ్రామానికి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తుల కార్యక్రమానికి శంకుస్థాపన ఎమ్మెల్యే నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. గుంతల మయంగా మారిన రోడ్డుకు శాసనసభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 18 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించారు. అంతకుముందు గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకి మేదరమిట్లపాలెం గ్రామ ప్రజలు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసించి కూటమి ప్రభుత్వాన్ని ప్రజల గెలిపించుకున్నారని, వారి నమ్మకాన్ని నిలబెడుతూ గెలిచిన 100 రోజులులో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి వారి నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం లో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు లేక ఎక్కడికి అక్కడ రోడ్లన్నీ గుంతల మయమయ్యాయని, రహదారులపై ప్రయాణం చేయాలంటే ప్రజలు నరకం చూశారని ఎమ్మెల్యే ఆరోపించారు.కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్రాంతి పండుగ నాటికి గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ముఖ్యంగా కందుకూరు నియోజకవర్గం లో గుంతల రహిత కందుకూరు ను ప్రజలు త్వరలో చూడబోతున్నారని ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కూరపాటి భాస్కర్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ ప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చక్రధర్,గ్రామ సర్పంచ్ కూరపాటి మాధవి, పార్టీ నాయకులు కూరపాటి శ్రీనివాసులు,షేక్ నాయబ్ రసూల్,గొర్రెపాటి సాంబయ్య, సోంపల్లి మనోహర్,అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు టిడిపి,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో క్రైస్తవుల సమాధుల పండుగ



రెంటచింతల, మండల రిపోర్టర్– శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): మృతి చెందిన తమ కుటుంబీకుల ఆత్మకు శాంతి కలగాలని మండల కేంద్రమైన రెంటచింతలలో క్రైస్తవులు సమస్త పరిశుద్ధ ఆత్మల పండుగ దినోత్సవాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సమాధుల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేయడం ద్వారా గతించిన పూర్వీకుల ఆత్మలకు శాంతి కలుగుతుందని క్రైస్తవుల విశ్వాసం. ప్రపంచవ్యాప్తంగా క్యాథలిక్ లు ఈ సమాధుల పండుగను జరుపుకుంటారు. స్థానిక కానుక మాత దేవాలయం ప్రాంగణం సమీపంలోని క్రైస్తవ స్మశాన వాటికలో ఉన్న పూర్వీకుల సమాధులను ఆయా కుటుంబీకులు శుభ్రం చేసి రంగులు వేసి వివిధ రకాల పూలతో అలంకరించారు.సమాధుల వద్దకు వెళ్ళి తమ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులను వెలిగించి ప్రార్థించారు.సాయంత్రం కుటుంబ సభ్యులంతా సమాధుల వద్దకు చేరుకుని అక్కడే గడపటం ఆనవాయితీగా వస్తోంది. సమాధుల వద్ద పండుగ జరుపుకుంటే తమ వారితో కలిసి ఉన్నామన్న భావన కలుగుతుందని తెలిపారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవారు ఇక్కడికి చేరుకుని చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ తమ కుటుంబీకుల సమాధుల వద్ద నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, చనిపోయిన వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. తమ పూర్వీకులు లేనిదే తాము లేమని పండుగ నాడు వారిని స్మరించుకోవటం,గౌరవించడం పండుగ పరమార్థంతో పూర్వీకులను పూజించే సంస్కృతీ సంప్రదాయాలు పాటించే క్రైస్తవ ఆచారం ఆదర్శప్రాయం. విచారణ గురువులు వై ఎల్ మర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో విచారణ గురువులు పలువురు కన్యాశ్రీలు, విశ్వాసులు పాల్గొన్నారు.

## రహదారులు నాగరితకు చిహ్నం : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



**రెంటచింతల, మండల రిపోర్టర్– శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): రహదారులు బాగుంటేనే నాగరికత ఉన్నట్టు లెక్క అని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం 'మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్'కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మంచికల్లు అడ్డరోడ్డు వద్ద రోడ్డు మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రహదారుల గుంతలను పూర్చేందుకు ఒక్క పైసా నిధులను విడుదల చేయకపోవడంతో గుంతల రహదారుల్లో ప్రయాణాలు సాగించలేక ప్రజలు అవస్థలు పడ్డారని విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల గుంతలను పూడ్చేందుకు నిధులు విడుదల చేసిందన్నారు.'మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ 'కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని నాలుగు రోడ్లకు రూ.117.70 కోట్లు నిధులు మంజూరయ్యాయి అన్నారు. నిధులు మంజూరులో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కీలక పాత్ర పోషించారన్నారు.మంచికల్లు రహదారి మరమత్తు పనులను రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఆర్డీఓ మురళీకృష్ణ, ఆర్ అండ్ బి ఈ ఈ రాజా నాయక్,డీఈ రమణయ్య, సర్పంచ్ గోగుల పుల్లారెడ్డి, టీడీపీ నేతలు ఎరపతినేని మట్టయ్య, శీలం బ్రదర్స్, వెంకటరామిరెడ్డి తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.**

# పుల్లలచెరువు మండలంలో ఊరూరా బెల్టులే వైన్ షాపుల నుంచి మద్యం కొనుగోలు

దాబాల్లో కస్టమర్లకు గోప్యంగా విక్రయం

ధర, సీసా పరిమణాన్నిబట్టి రూ.50-100 వరకు అదనంగా వసూలు

పట్టించుకోని ఎక్షైజ్ అధికారులు

ఎఱ్రగొండపాలెం ఇంచార్జి - కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): పుల్లలచెరువు మండలంలోని దాబాలు,రెస్టారెంట్లు మినీ బార్లను తలపిస్తున్నాయి.ఇది రెస్టారెంట్ నిర్వాహకులకు,చిల్లర దుకాణ దారులకు వరంలా మారింది. పుల్లలచెరువు,మండల కేంద్రంలో అయితే దాదాపు అన్ని హెూటళ్ళలో మద్యం ప్రియులు కనిపిస్తున్నారు.వ్యాపారం జరుగుతుందనే అత్యాశతో నిర్వాహకులు అనుమతిస్తూ కాష్ చేసుకుంటున్నారు.పోలీసులు కూడా చూసిచూడనట్లు ఉంటున్నారు. మండలంలోని పలుప్రధాన గ్రామాల్లో రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన దాబాలు, రెస్టారెంట్లలో మద్యం అమ్మకాలు, మద్యపానం యథేచ్ఛగా సాగుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ల పక్కనున్న దాబాలు 12 గంటలూ తెరిచే వుండడంతో గ్రామాలలో ఉన్న దాబాలు, రెస్టారెంట్లు, చిన్న హెూటళ్లలో మద్యం సేవించడానికి నిర్వాహకులు అనుమతిస్తున్నారు. అంతేకాక మద్యం విక్రయాలు కూడా జరుపుతున్నారు. ఇందుకోసం సమీపంలోని ప్రభుత్వ వైన్ షాపుల్లో పెద్ద మొత్తంలో మద్యం కొనుగోలు చేసి దాబాల్లో నిల్వ చేస్తున్నారు. క్వార్టర్ అయితే రూ.50-100, వసూలు చేస్తున్నారు. దాబాల్లో మద్యం సేవించడానికి అనుమతిస్తుండడంతో పలువురు మందుబాబులు ప్రభుత్వ వైన్ షాపులో మద్యం కొనుక్కొని, దాబాల్లోకి వచ్చి తాగుతున్నారు. దీనికి కూడా డాబాల నిర్వాహకులు అభ్యంతరం చెప్పడంలేదు. ఎందుకంటే ఆహార పదార్థాల అమ్మకం ద్వారా ఆదాయం వస్తుందన్నది వారి భావం. దాబాల్లో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం మూడు గంటల వరకు, తిరిగి రాత్రి ఏడు గంటల నుంచి లేట్ నైట్ వరకు మద్యం సరఫరా చేస్తున్నట్టు తెలిసింది. రహదారి పక్కనున్న దాబాలు రాత్రి 11 వరకూ తెరిచేవుండడంతో వీటిల్లో మద్యం అందుబాటులో వుంటున్నది.

### పట్టించుకోని పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు

రహదారుల పక్కనున్న హెూటళ్లు, రెస్టారెంట్లు, దాబాల్లో మద్యం అమ్మకాలు, వినియోగం జరుగుతున్నా... పోలీసులు, ఎక్సైజ్ శాఖ పట్టించుకునే దాఖలాలు లేవు. మామూళ్ళ మత్తులో జోగుతున్నారనే విమర్శలుఉన్నాయి.మొక్కుబడిగా దాడులు చేయడం,వదిలేయడం వెనుక అమ్యామ్యాలు ఉన్నట్లు ఆరోపణలు ఎప్పటినుండో ఉన్నాయి.జిల్లా ఎస్పీ ఈ విషయాలపై సీరియస్ గా ఉన్నా క్షేత్ర స్థాయిలో పోలీసులు నిర్లక్ష్యం వెనుక ఆంతర్యం ఏమిటనేది చెప్పక్కర్లేదు. పుల్లల చెరువు మండల కేంద్రాల్లో భోజన హెూటళ్ళలో, పబ్లిక్ గానే అక్రమంగా మద్యం అమ్మకాలు,మద్యపానం జరుగుతున్నా పోలీసులు పట్టించుకున్న దాఖలా ల్లేవు. పోలీసులు కూడా గట్టిగా హెచ్చరించిన దాఖలాలు తక్కువేననే విమర్శలున్నాయి.ఈ విషయాలపై జిల్లా ఎస్పీ స్పందించి అక్రమంగా మద్యం విక్రయాలు,వ్యాపారం చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనేలా చూడాలని మహిళలు కోరుతున్నారు.

## గుంతల రోడ్లకు మోక్షం-పనులు ప్రారంభించిన అధికారులు



యాడికి మండల రిపోర్టర్-బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న గుంతల రోడ్ల మరమ్మత్తులు కార్యక్రమంలో భాగంగా తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని యాడికి మండలంలోని నగురూరు, పెద్దపప్పూరు మండలం కేంద్రం నుంచి పెద్ద ఎక్కులూరు వరకు పరిసర ప్రాంతాల రోడ్డు మరమ్మత్తుల పనులను అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సత్యనారాయణ శనివారం పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు.తాడిపత్రి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి చొరవతో హార్ట్ హెూల్ రెక్టిఫికేషన్ పనులకు సంబంధించి కోటి 30 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి అండ్ కంపెనీకి పనులను అప్పగించింది.ఈ రోడ్డు అభివృద్ధి పనులు ఆరు కిలోమీటర్ల మేర చేయనున్నట్లు చవ్వా గోపాల్ రెడ్డి కంపెనీ యాజమాన్యం తెలిపారు. ప్రభుత్వం మా కంపెనీని నమ్మి ఈ వర్కులు ఇచ్చినందుకు మాపై పెట్టుకున్న నమ్మకానికి నాణ్యత తో కూడిన పనులను చేయించి వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేస్తామని చవ్వా గోపాల్ రెడ్డి కంపెనీ యాజమాన్యం తెలిపారు. ఈ రోడ్డు పనులకు ఉపయోగించే యంత్రాలకు యాడికి మండల మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య పూజ చేసి ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు గండికోట లక్ష్మణ్ యాడికి మండల టిడిపి నాయకులు నగురూరు నర్సింహులు. తిరునాథరెడ్డి. వెంకట చౌదరి. రవి తదితర మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంతలు లేని రోడ్లు కూటమి ప్రభుత్వ ధ్యేయం

### తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు




పుల్లలచెరువు, మండల రిపోర్టర్ - లక్ష్మణ్ (శుభోదయం న్యూస్): పుల్లలచెరువు మండలంలో గుంతలమయమైన ఐటీ వరం గ్రామ రోడ్డు గుంతలు పూడ్చే కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు స్వయంగా గుంతలను పూడ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మొదలుపెట్టిన ఈ మహత్తర కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ప్రతి రోడ్డు గుంతలమయం లేకుండా చూస్తామని, గుంతలు లేని రోడ్లు తమ ప్రభుత్వ లక్ష్యం అని ఎరిక్షన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాదు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అచ్చయ్య. భోగాకుల సుబ్బారెడ్డి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార పంటలు పండించండి!

### వ్యవసాయ శాఖాధికారి జి స్వర్ణలత రైతులకు వినతి



టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) : పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార పంటలు పండించాలని టంగుటూరు మండల వ్యవసాయ శాఖ అధికారి జి స్వర్ణలత అన్నారు. పంటల మార్పిడి పై మండల పరిధిలోని నిడమనూరు మర్లపాడు పొందూరు గ్రామాల్లో రైతులకు పంట మార్పిడి పై శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్వర్ణలత మాట్లాడుతూ పొగకు పంటకు ప్రత్యామ్నాయంగా మినుము శనగ తదితర ఆహార పంటలను సాగు చేసి పెరుగుతున్న జనాభాకి పప్పుదినుసుల కొరత లేకుండా ఆహార పంటల సమతుల్యత పాటించాలని రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. పొగాకు పంట గిట్టుబాటుగా ఉందని రైతులు ప్రతి సంవత్సరం ఒకే పంట సాగు చేయడం వలన భూమి సారం తగ్గుతుందని తద్వారా పంటలకు తెగుళ్లు పురుగుల ఉధృతి ఎక్కువవుతుందన్నారు. కనుక రైతులు మినుము శనగ పంటలను సాగు చేసి అధిక రాబడి పొందవచ్చునన్నారు. ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి శైలజ సుభాషిని వేణుమని శ్రీనివాస్ రెడ్డి వారి సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు రైతు నాయకులు పాల్గొనడం జరిగింది.

## రైల్వే డబల్ లైన్ పనులు కోసం..గృహాలు కూల్చి వేత...

### ఆందోళనలో పేదలు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని పెండెకల్లు రైల్వే స్టేషన్ పరిధిలో నివసిస్తున్న 4 పేద కుటింబాలు రొడ్డన పడ్డాయి. గత కొన్ని సంవత్సరాలనుండి అక్కడ గృహాలు నిర్మించికొని జీవనం కొనసాగిస్తున్నారు.పెండెకల్లు నుండి గుత్తి వరకు డబల్ లైన్ కేంద్ర ప్రభుత్వం మంజురు చేసింది. అయితే ఆర్ఎస్ లో డబల్ లైన్ కోసం గత కొన్నిసంవత్సరాలనుండి పక్క గృహాలు నిర్మించుకున్న జలవాడి సునీత, ఆదిలక్ష్మి, బోయ అంజలి, జాలవాడి నాగలక్ష్మి, మరొక కుటింబానికి చెందిన గృహాలు రైల్వే అధికారులు శనివారం ఉదయం కూల్చివేయడం జరిగింది. మరొక ఐదు గృహాలును పాక్షికంగా పెరికి వేయడం జరిగింది. దింతో బాధిత కుటింబాలు పూర్తి గా రోడ్డున పడ్డాయి. ఇంట్లో ఉన్న సామాన్లు రోడ్డు పై పడవేసి దిక్కు తోచిన పరిస్థితి లో కొట్టుమిట్టాడుతున్నారు...వేరొక చోట స్థలం ఇప్పించండి..




బాధితులు.పెండెకల్లు ఆర్ ఎస్ డబల్ లైన్ పనులు కోసం కొన్ని సంవత్సరాల నుండి గృహాలు నిర్మించికొని తమిని కాలి చేయించడం మరి దారుణం అన్ని, అందుకు ప్రభుత్వం వేరేచోట స్థలం చూపించు ఆదుకోవాలని బాధిత కుటింబాలు కలెక్టర్, పత్తికొండ శాసన సభ్యులు కేఈ శ్యాంకుమార్ ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని వారు కోరారు..రైల్వే స్థలం ఉన్నందుకే కూల్చాం.. అధికారులు.తుగ్గలి మండలం పెండెకల్లు ఆర్ఎస్ లో రైల్వే స్థలం లో ఉన్న వాటినే మాత్రమే కూల్చి వేశామని రైల్వే అధికారులు శనివారం తెలిపారు.

## ప్రాచీన శైవక్షేత్రం సత్రశాల అభివృద్ధికి దోహదపడతా: ఎమ్మెల్యే జూలకంటి



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): ప్రాచీన శైవక్షేత్రం సత్రశాల అభివృద్ధికి దోహదపడతానని నియోజవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. కార్తీక మాసం ఆరంభం పురస్కరించుకుని సత్రశాల పుణ్యక్షేత్రంలోని గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున ఆలయంలో ఆయన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూలమొక్కలు నాటి పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని ఆలయ కమిటీకి సూచించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీని, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న పరాశక్తి సిమెంట్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగమ పండితుల సలహాలు, సూచనలతో కార్యాచరణ ప్రణాళికతో ఆలయ అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. పాల్వాయి జంక్షన్ నుండి సత్రశాల వరకు రోడ్డు మార్గాన్ని రూ. 27 లక్షల నిధులతో తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, దేవాదాయ శాఖ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ముగిసిన సర్వసభ్యసమావేశం...!



బిట్రగుంట, (శుభోదయం న్యూస్) : బోగోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారంఏర్పాటు చేసిన ప్రత్యేకసర్వసభ్య సమావేశం ఎట్టకేలకు ముగిసింది. గతంలో రెండుపర్యాయములు ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరు కారణంగా కోరంలేక వాయిదా పడినసమావేశం శనివారం ఎంపీటీసీసభ్యులు,సర్పంచులు పూర్తిస్థాయిలో హాజరుకావడంతో ప్రత్యేకసమావేశం విజయవంతమైంది. మండలంలోనిఅన్నిగ్రామ పంచాయతీలలోని ఎంపీటీసీ సెగ్మెంట్లలో వైసిపిపార్టీనాయకులు విజయంసాధించిఉండడంతో తెలుగుదేశంప్రభుత్వం వచ్చిన అనంతరం మంజూరయిన 15వఆర్థికసంఘంనిధుల వినియోగంపై ఏర్పాటుచేసిన ప్రత్యేకసమావేశానికి వారుహాజరు కాలేదు. రెండుదఫాలుగా వాయిదాపడినసమావేశం పనుల పంపకాలలో ఒప్పందంకుదిరి నమీదట మూడవసారినిర్వహించడం జరిగింది. పైసమావేశంలో ఎంపీడీవోసుబ్రహ్మణ్యం, జడ్పిటిసి మద్దిబోయినకీర్తన, ఎంపీపీమేకల సుజాత, కార్యాలయంఏవో గోవిందరావు,మండల ఉపాధ్యక్షుడుమాధవరెడ్డి,కో ఆప్షన్ సభ్యుడు, అన్నిశాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ..



కంచిలి మండల రిపోర్టర్ - లోళ్ళ శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): కంచిలి మండలం పరిధిలోని జాడుపూడి కెజీబీవీ పాఠశాలను ఎంపీడీవో వి తిరుమల రావు, మండల విద్యాశాఖ అధికారి ఎస్ .శివరాం ప్రసాద్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతి పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, కూరగాయలను పరిశీలించి, పలు రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి భోజనం



చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ లోను పరిశీలించి ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, టాయిలెట్స్ మెయింటెనెన్స్ మరియు శానిటేషన్ పై మరింత శ్రద్ధ చూపాలని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ రజినీ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబీవి నందు మెడికల్ క్యాంపు



పుల్లలచెరువు, మండల రిపోర్టర్ - లక్ష్మణ్ (శుభోదయం న్యూస్ ): పుల్లలచెరువు మండలం. నందు ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల నందు బాలికలకు ప్రస్తుతం వాతావరణం మార్పుల వలన. జలుబు. జ్వరం. ఉన్నందున బాలికలకు వైద్య పరీక్షలు చేసి వారికి కావాల్సిన మందులనుపంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి మం.జె. ఇందిరా ప్రసాద్ బాలికలను ఉద్దేశించి వాతావరణం మనకు అనుకూలంగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కే జి బి వి ప్రిన్సిపాల్. లిల్లీ ప్రకాష్ వాణి. వైద్య సిబ్బంది. పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాటస్థావరాలపై పోలీసులమెరుపుదాడి



దగదర్తి (శుభోదయం న్యూస్ ): దగదర్తిమండలంలోనీపెదపుత్తేడు ఉప్పలపాడుమద్య పేకాట ముమ్మ రంగాసాగుతుందన్నసమాచారంమేరకుదగదర్తి ఎస్ఐ జంపానికుమార్ శనివారంపేకాట స్థావరాలపైతనసిబ్బందితోకలిసి మెరుపుదాడులునిర్వహించి ఏడుగురువ్యక్తులనుఅదుపులోని కి తీసుకుని వారివద్దనుండి 12, 210/- నగదుని స్వాధీనపరచుకున్నాడు. దగదర్తి మండలంలోపేకాట, కోడిపందాలు,నిషేదితమత్తుపదార్థాలవినియోగంవంటి అసాంఘిక కార్యక్రమాలకుపాల్పడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని,అపరిచితవ్యక్తులు, వాహనాలసంచారంలాంటివిష యాలసమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు.

## జీవనోపాధికి సూర్య శ్రీ ట్రస్ట్ 40వేలుఆర్థిక సాయం




ఒంగోలు, (శుభోదయం న్యూస్): సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు సత్యనారాయణపురం లో నివాసం ఉంటున్న రావూరి మోజెస్ చిల్లర దుకాణం ఏర్పాటుకు 40వేలుఆర్థిక సాయం ఈరోజు ట్రస్ట్ కార్యాలయం నందు ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ట్రస్ట్ చైర్ పర్సన్ షేక్ షాహనాజ్ ద్వారా అందజేయడం అయినది. సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష మాట్లాడుతూ ఒంగోలు చెందిన రావూరి మోజెస్ వాళ్ల అన్న ఇద్దరు పుట్టుకతో అవయవలోపంతో మరుగుజ్జులుగా ఉన్నారు వారి తండ్రి చెక్క పని చేస్తు వృద్ధాప్యంతో పనిచేయని స్థితిలో ఉన్నాడు వీరిద్దరూ మరుగుజ్జులు కావడం వల్ల ఎవరూ పనిలోకి తీసుకోవడం లేదు కుటుంబ పోషణ కష్టంగా మారింది ఈ దశలో సోషల్ మీడియా ద్వారా మా ట్రస్టు చేస్తున్న సేవలు తీసుకొని నన్ను సంప్రదించ దాతలు సహకారంతో ఈరోజు వాళ్ళ జీవనోపాధికి చిల్లర దుకాణం ఏర్పాటుకు 40 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ నిజమైన పేదలకు సూర్య శ్రీ ట్రస్టు అండగా ఉంటుందని రావూరి మోజెస్ వాళ్ల కుటుంబం దీన పరిస్థితి తెలుసుకొని వారికి అండగా నిలబడి జీవనోపాధి కల్పించి బ్రతుకు తెరువు చూపించిన ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ అభినందనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన శ్రీనివాసరావు ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొన్నారు.

## ప్రీతమ్ పుట్టినరోజు పలు సేవా కార్యక్రమాలు



ఒంగోలు, (శుభోదయం న్యూస్): ప్రీతమ్ అమర్త్య వంకాయలపాటి పుట్టినరోజు సందర్భంగా ప్రీతమ్ వర్షిత హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు కొమ్మి రమణయ్య రాజేశ్వరి ల ఆధ్వర్యంలో ఒంగోలు కర్నూల్ రోడ్ లో రావి అంజయ్య రోడ్డు నందు గుడ్ న్యూస్ మినిస్టరీ అందులో పాఠశాల నందు బియ్యం నిత్యవసర వస్తువులు తోపాటు అందులకు బ్రెయిలీ బుక్స్ అందజేశారు .ఒంగోలు హౌసింగ్ బోర్డ్ లోని బొమ్మరిల్లు అనాధ పిల్లల ఆశ్రమంలో భోజనం వసతి ఏర్పాటు తో పాటు పిల్లలకు నోట్ బుక్స్ పండ్లు కాయలు పంపిణీ చేశారు. ప్రీతమ్ పుట్టినరోజు చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ.. పుట్టిన రోజున ఆడంబరాలకు పోకుండా ఇలా సమాజ సేవ చేయడం ఆదర్శనీయం అన్నారు పేద విద్యార్థులకు స్వీట్లు పండ్లు కాయలు తోపాటు పట్టెడన్నం పెట్టి వారి కళ్ళల్లో ఆనందం చూడటం ఎనలేని సంతోషాన్ని కలిగించిందని అన్నారు. వంకాయలపాటి సాంబశివరావు కవిత దంపతుల కుటుంబంలో పుట్టినరోజులు పెళ్లి రోజులు ముఖ్యమైన రోజుల్లో అర్భాటాలకు పోకుండా పేదలకు ఆర్థికంగా అండగా ఉండి సేవా కార్యక్రమాలు చేయడం పదిమందికి ఆదర్శనీయమని కొనియాడారు . ఈ సేవ కార్యక్రమంలో మారెళ్ళ రాజేశ్వరి వంకాయలపాటి సత్యవతి. శ్రీదేవి. గుడ్ న్యూస్ మినిస్ట్రీ నిర్వాహకులు స్వర్ణ మోహన్ రావు బొమ్మరిల్లు నిర్వాహకులు ఖాసీం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాళ్ళ వాగు ప్రవేట్ బ్రిడ్జి పక్క పార్కు స్థలం మాదే నంటూ.....

### దళితపేదలు తహాశీల్దారుకు వినతి



యర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారయణ (శుభోదయం న్యూస్): మాజీ మంత్రి అందదండలతో రాళ్ళవాగు ప్రవేట్ బ్రిడ్జి పక్కన వైసీపీ వారు కట్టిన పార్కుస్థలం మాదేనంటు దళిత కుటుంబానికి చెందిన పేదలు తహాశీల్దారు కార్యాలయం వద్ద నిరసనకు దిగారు , ప్రకాశంజిల్లా యర్రగొండపాలెం పట్టణం దగ్గర లోని మిల్లంపల్లి ఇలాఖా రాళ్ళవాగు పై వైసీపీకి చెందిన అప్పటి మంత్రి అండదండలతో ఇక్కడి పొలం యజమాని దాదాపుగా సొంతంగా కోటీ రూపాయాలతో బ్రిడ్జి నిర్మించిన విషయం విధితమే, మంత్రి చేసిన మేలు కు ఆ వంతెనకు మంత్రి పేరు పెట్టిన విషయము కూడ విధితమే , అయితే ఇక్కడే ఇటీవల తరచు కోర్టుల్లో రాజకీయ నాయకుల కేసులవిషయంలో వాడే పథం క్విడ్ ప్రోకో అచ్చంగా అలాంటి క్విడ్ ప్రోకో నే ఇక్కడ జరిగినట్లు పుంఖాలు పుంఖాలుగా కథనాలు బయటకు వస్తున్నాయి , అలాంటి వారికి మంత్రి



సహాయం చెయడం కోసం ఎందరో పేదలను బలిచేసారనే విషయం కూడ బయట పడుతుంది , దానికి ఓప్రణాళికను సిద్దం చెసి ఏపి గ్రీవింగ్ భ్యూటిఫికేషన్ కార్పోరేషన్ పేరుతో విశాఖ పట్టణంలోని రిషికొండ తోపాటు యర్రగొండపాలెం పట్టణంలోని ఈ రాళ్ళవాగు ను చేర్చి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో 5 ఎకారాల పేదల భూమిని కొట్టెసి 120 సెంట్ల స్థలంలో పార్కు పేరుతో 1.50 కోట్ల నిధుల మంజూరు చెయించారనే విషయం తెలుస్తుంది, వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటం ఈ నియోజక వర్గం మంత్రి అడ్డ కావాడంతో బయపడిన పేదలు నోరెత్తకుండ ఉండిపోయారని, ఇప్పుడు ప్రభుత్వం మారిన తరువాత మంత్రి చేతులలో బలియిన పేదలు ఒక్కొక్కరిగా బయటకు వస్తున్నారు. ఇలాంటి గతం తాలుకు అర్జీలతో న్యాయం చెయలేని తహాశీల్దారులు తలపట్టు కుంటున్నారు .కొందరయితే బదిలీపై వెళ్ళిపోతున్నారు.

## "భూ రి - సర్వే" పై రైతులకు అవగాహన



కంచిలి మండల రిపోర్టర్ - లోళ్ళ శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : కంచిలి మండలం కొల్లూరు పంచాయతీ కొల్లూరు రెవెన్యూ మరియు అరవ సరియాపల్లి రెవెన్యూ గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు "భూ రి - సర్వే" పై రైతులకు అవగాహన కొరకు స్థానిక సర్పంచ్ రేఖా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు కంచిలి మండలం ఎంపిపి దేవదాసు రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలో మొత్తం 55 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఇదివరకు సర్వే అయిన 35 గ్రామాలలో ఎటువంటి తప్పులు ప్రింట్ అయిఉన్న వాటిని దరఖాస్తుల ద్వారా స్థానిక వీఆర్వోలకు సమర్పించుకున్నట్లయితే వాటిని వారు సరి చేసేదరు. రైతులు తమ యొక్క సమస్యలను గ్రామ సభల ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి, వైసీపీ సీనియర్ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, మండల సర్వేయర్, వైస్ సర్పంచ్ గేదల రాజు,కాయ నూకయ్య,పూతిర్ల ధర్మారావు,రవి, భాస్కర్ రావు,రంగాల సునీల్, వీఆర్వోలు, సర్వేయర్లు,సచివాలయ సిబ్బంది,గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలులేనిరోడ్లు కూటమి ప్రభుత్వలక్ష్యం

### - కావలిఎమ్మెల్యే కావ్యక్రిష్ణారెడ్డి



కావలి(శుభోదయం న్యూస్ ): గుంతలులేనిరోడ్లు కూటమి ప్రభుత్వలక్ష్యమని కావలిఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వంప్రారంభించిన గుంతల రహితఏపీకార్యక్రమంలో భాగంగా శనివారం కావలిమున్సిపాలిటీ పరిధిలోని బుడంగుంటలో రోడ్ల మరమ్మత్తుల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ దేవత అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ విధ్వంసానికి చిరునామా కాగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధికి చిరునామాగా ముందుకెళ్తోందన్నారు. ఐదేళ్లు అరాచకాలతో రాష్ట్రంలో విధ్వంసక పాలన నడిచిందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారని తెలిపారు. గత ఐదేళ్లు రోడ్లను నిర్వీర్యం చేశారని, తట్టెడు మట్టి వేసి గుంటలు పూడ్చకపోవడం వలన అనేకమంది ప్రాణాలను బలిగొన్నారని తెలిపారు. అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతో ప్రజలు సంకీర్ణ ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోడ్ల మరమ్మతులకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.826 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ సంబంధించి గ్రామాలను అనుసంధానం చేసే అంతర్గత రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేస్తామని, వర్షాకాలం పూర్తయిన తర్వాత పూర్తిస్థాయిలో రోడ్ల విస్తరణ జరుగుతుందని అన్నారు. నిన్నటి రోజున దీపావళి కానుకగా దీపం -2 పథకం క్రింద మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వడం జరిగిందని, నేడు గుంతలు రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం చేపట్టి గుంటలను పూడ్చటం జరుగుతుందని తెలిపారు. సోమశిల నుండి కావలి కాదు కొన్నిటిని విడుదల చేయడం జరిగిందని, అన్ని చెరువులు జల కలను సంతరించుకున్నాయని అన్నారు. నిర్భయంగా ప్రతి ఒక్కరూ పంటలు వేసుకోవచ్చని, ఆయకట్టులోని చిట్ట చివరి ఎకరా వరకు నీటిని అందించే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. కావలి నియోజకవర్గం లో భారీ పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, యువతకు భారీగా ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే గా గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజల ఋణం తీర్చుకుంటానని, కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, బొట్లగుంట శ్రీహరి నాయుడు, పులిమి విజయ్ భాస్కర్ రెడ్డి, పులిమి రామిరెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డల అభ్యున్నతే చంద్రబాబు ధ్యేయం

# బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు మంజూరు

### బిసి సంక్షేమ శాఖామంత్రి సవిత



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో - పోతులయ్య(శుభోదయన్యూస్ ): బిసి బిడ్డల అభ్యున్నతే చంద్రబాబు నాయుడు ధ్యేయమని బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ తెల్పారు.శనివారం పట్టణంలోని ఫైర్ స్టేషన్ సమీపంలో కళాశాల విద్యార్థులకు బిసి హాస్టల్ శాశ్విత భవణంను మంత్రి చేతులమీదుగా ప్రారంభించారు.ఈసందర్భంగా జరిగిన సమావేశం లో మంత్రి మాట్లాడుతు టిడిపి అధికారం లోకి రాగానే బిసిహాస్టల్ల మరమ్మతులకోసం రూ.20కోట్లుమంజూరుచేయ జరిగిందని,11 నెలల డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడం జరిగిందని తెల్పారు.రొద్దం-1ఎంజేపీ స్కూల్ కు రూ.22.50 కోట్లు మంజూరు,పెనుకొండలో రూ.6 కోట్లతో టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణంకు త్వరలోనే శంకుస్థాపన చేయడం జరుగుతుందని మంత్రి సవిత తెల్పారు.11 నెలల డైట్ బిల్లులు ఇవ్వని మూరు?డు జగన్ రెడ్డయితే అధికారంలోకి రాగానే బీసీ హాస్టళ్లు, రెసిడెన్సియళ్ల స్కూళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు, బకాయి ఉన్న డైట్ బిల్లులను చెల్లించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడని కొనియాడారు. బీసీ బిడ్డలు అన్ని రంగాల్లోనూ రాణించాలని, వారి అభ్యున్నతే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని అన్నారు. రాష్ట్రంలో బీసీ హాస్టళ్లను అన్న ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీ బిడ్డల చదువు కోసం



మరింత ప్రాధాన్యమివ్వసాగారన్నారు. బీసీ హాస్టళ్లను, రెసిడెన్సియల్ స్కూళ్లను ప్రారంభిస్తున్నారన్నారు. పెనుకొండ మండల కేంద్రంలో బీసీ హాస్టల్ ను ప్రైవేటు భవనం కొనసాగిస్తుండేవారని,ఇటీవల స్థానిక టీడీపీ నాయకులు తననుకలిసి బీసీ హాస్టల్ విద్యార్థుల కష్టాలను వివరించడంతో తక్షణమే శాశ్వత వసతి కోసం కొన్ని భవనాలను పరిశీలించామని, పెనుకొండ ఐటీఐ కోసం మాజీ మంత్రి, దివంగత పరిటాల రవి నిర్మించిన భవనం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఆ భవనాన్ని పరిశీలించి చిన్న చిన్న మరమ్మతులు చేపట్టి బీసీ విద్యార్థులకు శాశ్వత వసతి కలిగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. చుట్టూ పచ్చదనం, సువిశాలమైన భవన సదుపాయం బీసీ బిడ్డలకు లభించిందన్నారు. నాణ్యమైన విద్యతో పాటు భోజనం కూడా అందిస్తున్నామని, విద్యార్థులంతా మెరుగైన ఫలితాలు తీసుకురాలని తెల్పారు.

### రొద్దం-1 ఎంజేపీ స్కూల్ కు రూ.22.50 కోట్లు మంజూరు

నా ఎస్సీలు... నా ఎస్టీలు...నా బీసీలు...అని కబుర్లు చెప్పిన జగన్ రెడ్డి అన్ని హాస్టళ్లను గాలికొదిలేశారని మంత్రి సవిత మండిపడ్డారు. కనీసం బల్బులు, పగిలిపోయిన కుళాయి ట్యాప్ లను మార్చుకోడానికి మరమ్మతుకు నిధులివ్వలేదన్నారు. 11 నెలల డైట్ బిల్లు కూడా ఇవ్వని మూరు?డు జగన్ రెడ్డి అని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి హాస్టళ్ల దుస్థితిని తీసుకెళ్లామన్నారు. తక్షణ మరమ్మతులకు రూ.10 కోట్లు కావాలని కోరగా, రూ.20 కోట్లను సీఎం చంద్రబాబు మంజూరు చేశారని కొనియాడారు. బీసీ బిడ్డల పట్ల తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. డైట్ బిల్లులు సైతం ఆగస్టు వరకు సీఎం చంద్రబాబు క్లియర్ చేశారన్నారు. పెనుకొండ నియోజక వర్గంలోని రొద్దం-1 ఎంజేపీ స్కూళ్ల కోసం రూ.22.50 కోట్ల ను మంజూరు చేశారన్నారు. త్వరలో సోమందేపల్లి బాలిక రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభించనున్నామని మంత్రి వెల్లడించారు. పెనుకొండలో ఉన్న బీసీ బాలిక వసతి గృహానికి సైతం త్వరలో మరమ్మతులు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు..రూ.6 కోట్లతో టీటీడీ కల్యాణమండపం నిర్మాణంపెనుకొండలో టీటీడీ కల్యాణమండపం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. రూ.6 కోట్లతో ఈ కల్యాణమండపాన్ని నిర్మిస్తున్నామన్నారు. త్వరలోనే కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనందరావు,బిసి సంక్షేమశాఖా జిల్లా అధికారి నిర్మలజ్యోతి,సంక్షేమ హాస్టల్ల అధికారి గంగాధర్ ,పంచాయితీరాజ్ శాఖ ఈఈ మురళి,టీడీపీ నాయకులు,పట్టణ కన్వీనర్ శ్రీరాములు,రూరల్ మండల కన్వీనర్ సిద్దయ్య,మాజీ జడ్ పిటిసిలు నారాయణస్వామి,చిన్నవెంకటరాముడు,శ్రీనివాసులు,బీసీ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రహిత ఏపీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు, (శుభోదయం విలేఖరి) నవంబర్ 02: రాష్ట్రంలో ఒకవేళ ఇంకా ఎవరైనా ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే మాకు అభివృద్ధి వద్దని చెప్పడమే అవు తుందన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. ఐదేళ్లలో రోడ్ల నిర్మాణానికి గానీ మరమ్మతులకు గానీ జగన్‌రెడ్డి ఏ గ్రామానికి నిధులు ఇవ్వలేదని, అయినా ఇంకా ఎవరైనా ఆ పార్టీకి ఓట్లేసే వాళ్లు ఉంటే సిగ్గుపడాల్సిన పరిస్థితి అన్నారు. చిలకలూరిపేట మండలం గొట్టిపాడులో రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. రూ.35 లక్షలతో ఆర్‌అండ్‌బీ రోడ్లకు మరమ్మతు పనులు ప్రారంభించారు. రూ.7.50 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన అయిదేళ్లు జగన్ ఎలాంటి పాలన అందించారా చూసిన తర్వాత కూడా ఫ్యాన్‌కు ఓటేస్తున్నారంటే వాళ్లకు ఇంక రహదారులు, మంచినీళ్లు సహా ఏదీ అవసరం లేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం 10-15 ఏళ్లు ఉంటే గ్రామాలన్నీ సస్యశ్యామలమయ్యే అవకాశం ఉందన్నారు. అభివృద్ధి చేయనివారికి, గుంతలు పడినా, ప్రయాణానికి అసౌకర్యంగా ఉన్నా కూడా ఇంకా ఆ ఫ్యాన్‌కు ఓటేస్తున్నారంటే వారి విజ్ఞతకే వదిలేస్తుమన్నారు. అలాంటి వారికి జ్ఞానోదయం కలుగచేయాలన్నారు. వైకాపాకు పల్లెలు అంటే నిర్లక్ష్యం, పల్లెలు అంటే తెలుగుదేశం, వాటిని అభివృద్ధి చేయకూడదు, చేసినా తమకు ఓటు వేయరనే ఉద్దేశంతో జగన్ ఉన్నారని తెలిపారు.ఆ పార్టీకి ఓటేస్తున్న వారు మారాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ఉంటున్న ప్రజల్లో కూడా ఐక్యత రావాలని సూచించారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. కేంద్ర ప్రభుత్వంలో పొత్తులో ఉన్నాం కాబట్టి, కేంద్రం ఆదుకోబట్టి నిధులు వస్తా ఉన్నాయన్నారు. లేకపోతే సిమెంట్ రోడ్లు వేయడానికి కూడా డబ్బులు ఉండేవి కాదన్నారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడానికి సీఎం చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు. 5 నెలల్లో ఎంత కష్టం చేశారో ఆలోచించాలన్నారు. నిధులు తేవడానికి గానీ ప్రాజెక్టులు తేవడానికి గానీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి గానీ నిద్రల్లేని రాత్రులు గడపటం వల్లే ఇంతమేరకు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది ఏ సీఎంకి సాధ్యపడదని, అదే చంద్రబాబు గొప్పతనమని కొనియాడారు. ఏ చిన్న సంఘటన జరిగినా సీఎం చంద్రబాబు స్పందిస్తున్నారని, గతంలో ఎప్పుడైనా ఈ పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. రాక్షస పాలన నుంచి బయటపడినందుకు అందరూ సంతోషపడాలన్నారు. జగన్‌రెడ్డి లాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండకూడదనే మొన్నటి ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లు వేశారన్నారు. అలాంటి వారంతా ఇకనైనా ఆలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక ఇబ్బందులున్నా ఏటా రూ. 2,684కోట్లతో దీపం-2: ప్రత్తిపాటి

### లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట,పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం విలేఖరి)నవంబర్ 02: రాష్ట్రం ఆర్థికంగా ఎన్నిఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల మేలు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏటా రూ. 2,684కోట్లతో దీపం-2 పథకాన్ని ప్రారంభించారని అన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. జగన్‌రెడ్డి చేసిన అప్పులు రూ.14 లక్షల కోట్లకు ఏడాదికి వడ్డీలు, వాయిదాలే రూ.70-80 వేల కోట్లు అవుతున్న పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు లేకపోతే ఈ రాష్ట్రం అధోగతి పాలయ్యేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనే లేక పోతే ఏ ఒక్క పథకం వచ్చేది కాదని, ఈ గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు కూడా వచ్చేవి కాదన్నారు. చిలకలూరిపేట ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం దీపం-2 పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఆర్డీవో మధులత లబ్దిదారులకు గ్యాస్ సిలిండర్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడి ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఉచితగ్యాస్ సిలిండర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ హామీల్లో మరో హామీని నెరవేర్చారన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో 61,967 మంది లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించడం జరుగుతుందన్నారు. నవంబరు నుంచి మార్చి వరకు ఎప్పుడు బుక్ చేసుకున్నా 48 గంటల్లోగా వినియోగదారుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. దీపం పథకానికి సీఎం చంద్రబాబు భారీగా ఖర్చు పెడుతున్నారన్నారు. ఏటా రాష్ట్రవ్యాప్తంగా రూ.2,684 కోట్లు, ఒక్క పల్నాడు జిల్లాకే ఏడాదికి రూ.163 కోట్ల ఖర్చవుతుందన్నారు. కేంద్రం సహకారం రాష్ట్రానికి ఉండబట్టి, నిధులు తీసుకురాబట్టి ఇదంతా సాధ్యమవుతోందని తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కలిసి నడవడం వల్లనే ఈ పథకాలు వస్తున్నాయన్నారు. సూపర్ సిక్స్ హామీలను వీలైనంత త్వరగానే అమలు చేయాలని సీఎం చంద్రబాబు చూస్తున్నారని, అదే సమయంలో ఆర్థిక వెసులుబాటు, జగన్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడం, అస్తవ్యస్త పాలన గాడిలో పెట్టడం కోసం చంద్రబాబు అవిశ్రాంతంగా కష్టపడుతున్నారని తెలిపారు. రోజూ 18 గంటలు కష్టపడటం వల్లే ఈ రాష్ట్రం క్రమంగా గాడిలో పడుతుందన్నారు. పింఛన్ల విషయంలో కూడా జగన్‌రెడ్డి రూ.10.50 లక్షల కోట్ల అప్పులు చేసి ఐదేళ్లలో పెంచింది రూ.వెయ్యి మాత్రమే అని, అదే చంద్రబాబు ఒక్క సంతకంతో మొదటిరోజే రూ. 1000 పెంచారన్నారు. జనవరి నుంచి అర్హులైన వారికి కొత్తగా పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. హామీలు అమలు చేస్తూనే పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన , అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు ఎలా వెళ్లాలో అన్ని రకాలుగా సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చేందుకు మంత్రి లోకేష్ 10 రోజులపాటు అమెరికాలో పర్యటించారన్నారు. రాక్షస పాలన నుంచి బయటకు తీసుకొచ్చినందుకు రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కూడా ఉండేవి కాదని, అటువంటి పాలన నుంచి ప్రజలను బయటపడేశామన్నారు.

## ఈవో అరవింద, ఎస్సై కిషోర్ బాబులను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి మహిళా నేతలు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జీవి అరవింద ను, పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి



కిషోర్ బాబులను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పామూరు మండల టిడిపి మహిళా నేతలు. ఈ కార్యక్రమంలో ఆవుల రవణమ్మ, మద్ది శెట్టి రమాదేవి, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలోకి 100 కుటుంబాల చేరిక



విజయనగరం, జిల్లా ప్రతినిధి- బొద్దాన శ్రీనివాస్, (శుభోదయం న్యూస్): రామభద్రపురం మండలం, పాతరేగ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పెద్దింటి.పైడిపి నాయుడు, మాజీ సర్పంచ్.గొర్లె. శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ అవుగుడు బలరామ్, తమ అనుచరులతో (సుమారు 100 కుటుంబాలు) ఈరోజు బొబ్బిలి కోటలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతి నాయుడు, ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ చింతల రామకృష్ణ, రామభద్రపురం మండలం టీడీపీ అధ్యక్షులు శ్రీ కరణం భాస్కరరావు పాల్గొన్నారు..!!

## 1998 ఎంటి ఎస్ ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ కోసం ఎమ్మెల్యే అశోక్ బాబుకు వినతి పత్రం అందజేత



కంచిలి మండల రిపోర్టర్ - లోళ్ళ శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): 1998 ఎంటి ఎస్ ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ కోసం ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బాబు అధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తో వ్యక్తిగతం గా మాట్లా డి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ మన అందరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో మాట్లాడి మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1998 డిఎస్సీ ఉపాధ్యాయుల సంఘం జనరల్ సెక్రటరీ బుద్దెపు కామేష్ రెడ్డి ,అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్‌సభ్యుడు పూడి సురేష్ పాల్గొన్నారు

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా అధికార ప్రతినిధిగా పోరండ్ల ప్రవీణ్ నియామకం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా నూతన కార్యవర్గం లోకి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు సమాజ సేవలో ముందుండి నడిపించే సేవా గుణం కలిగిన హరిహర పుత్ర ఇన్ ఫ్రా డెవలపర్స్ ఛైర్మన్ మరియు 5 న్యూస్ తెలంగాణ స్టేట్ కరెస్పాండెంట్ శ్రీ పోరండ్ల ప్రవీణ్ ని రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాపోలు వీర మోహన్ ఆదేశం మేరకు తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధికార ప్రతినిధి గా నియమిస్తూ ఉత్తర్వులు ఇస్తున్నాను.ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని చేస్తారని ఆశీస్తూ మీకు హృదయ పూర్వక అభినందనలు దీపావళి శుభాకాంక్షలు.

## సమగ్ర కులగణనతో సామాజిక న్యాయం : నీలం మధు ముదిరాజ్..




పటాన్చెరు: (శుభోదయం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, బీసీ కులగణనతో బీసీలకు అన్ని అంశాలలో అవకాశాలు పెరుగుతాయని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణం అంబేద్కర్ భవన్ లో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి తో కలిసి నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేతో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వే తో సేకరించిన వివరాలతో ప్రజల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. బీసీ కుల గణన తర్వాత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెరిగి రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు.సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తెలంగాణ లోని అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుల నిర్ణయం పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కులగణన తర్వాత సంక్షేమ పథకాలు మరింత వేగవంతమై అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అభివృద్ధి అందుతుందని హామీ ఇచ్చారు.ఈ కులగణన కార్యక్రమని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గడపకు చేరవేయాలి అని అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, గాలి అనిల్ కుమార్ , ఆంజనేయులు, తోపాజీ అనంత కిషన్,పులిమామిడి రాజు,శ్రీనివాస్ రెడ్డి,పుష్ప నగేష్ యాదవ్,వివిధ మండల,బ్లాక్ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్లో అర్చరి క్రీడలో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి వెళ్లిన విద్యార్థులు



పటాన్చెరు(శుభోదయం న్యూస్ ):రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ బీరంగూడ రావుస్ విద్య సంస్థ నుండి అక్టోబర్ 27వ రోజున జరిగిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కొల్లూరు ప్రాంతంలో జరిగిన అర్చరి ఆటలో పాల్గొన 14 వయసు లోపు విద్యార్థులు 17 వయసు లోపు జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు.జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు. రావుస్ విద్య సంస్థల నుండి ఎంపికైన విద్యార్థులు పేర్లు రెండవ బహుమతి, యమ్ గౌతమ్ సిల్వర్ మోడల్, మూడవ బహుమతి బి లోకేశ్వర్ బ్రాంచ్ మోడల్, పి హర్షవర్ధన్, కౌషిల్, నాలుగవ స్థానంలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్స్ చైర్మన్ ప్రభాకర్ రావు, సీఈవో పి నిదిన్ రావు, డైరెక్టర్ పి కీర్తన ప్రిన్సిపల్ ఉమాకశా షెనాయ్, అర్చరి కోచ్ కపిల్ గౌడ్, స్పందన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల విజయాన్ని ప్రోత్సహిస్తూ ఇంకా ఉన్నత స్థాయిలో క్రీడా లకు తల్లిదండ్రులకు విజయాలు తెచ్చి కీర్తి ప్రతిష్టలు పెంచాలని తెలిపారు.

## యువత స్వయం ఉపాధితో ముందడుగు వేయాలి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల: (శుభోదయం న్యూస్): యువత స్వయం ఉపాధితో ముందడుగు వేయాలని సిజిఆర్ ట్రస్టు చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన బల్లెపు ధనరాజ్ అనే యువకుడి నూతన కెమెరాను స్థానిక నాయకులతో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత కేవలం ఉద్యోగాలపైనే ఆధారపడకుండా తమ స్వయం శక్తితో స్వయం ఉపాధి పై ముందుకు సాగే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని తమ కాలపై తాము నిలబడేలా స్వయం ఉపాధి కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చిమ్ముల దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, చెన్నం శెట్టి సూర్యనారాయణ, నల్తూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలి

### సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను లేరుగా ప్రభుత్వం కొనే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి ఆయన స్వాగతిస్తూ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతులు కష్టాలకు గురి కావద్దని గత పాలకుల బానిసత్వం పోయి నేరుగా ప్రభుత్వానికి రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. గత 10 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు దేశంలోనే మరే రాష్ట్రంలో అందించలేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆంక్షలు విధించకుండా కొనుగోలు ప్రక్రియను వేగంగా విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రైతుల పక్షాన ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## జిన్నారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



జిన్నారం(శుభోదయం న్యూస్ ):సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంజూరైన 21 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, ఎనగండ్ల నరేందర్, సుంకర బోయిన మహేష్, పల్నాటి భాస్కర్, మ్యాదరి శంకరయ్య, ఎరవాలి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముద్దురుపాడులో జగనన్న కాలనీని పరిశీలించిన జిల్లా హౌసింగ్ పీడీ!



కావలి(శుభోదయం న్యూస్ ):అసంపూర్తిగానిలిచిపోయిన జగనన్న లేఅవుట్ లోనిఇళ్లను పూర్తిచేసుకుంటే లబ్ధిదారులకు త్వరితగతిన బిల్లులుచెల్లిస్తామని నెల్లూరుజిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ టి. వేణుగోపాల్ తెలిపారు. శనివారం కావలిమున్సిపాలిటీ పరిధిలోని మద్దూరుపాడు గ్రామంలో జగనన్న లేఔట్ ను నెల్లూరు జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి వేణుగోపాల్, ఈ ఈ ఎస్ . మాధవరావులు పరిశీలించారు. వారితోపాటు కావలి డి. ఈ సిహెచ్ శ్రీనివాసరావు, ఏఈ నరేంద్రరెడ్డి వున్నారు . ఈసందర్భంగా పిడి మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిపోయిన జగనన్నకాలనీలో ఇళ్లనుత్వరితగతిన పూర్తి చేసుకోవాలనికోరారు. తొందరగా పూర్తిచేసుకుంటే త్వరితగతిన బిల్లులుచెల్లిస్తామని పిడి వేణుగోపాల్ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన దందురత్నయ్య ఇటీవల మరణించిన వార్త తెలుసుకున్న ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా,శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి ఆర్థిక సాయం కల్పించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండదండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు జక్కి కిష్టాన్నగారు, రాజు, సాయిలు, వెంకట్ రాములు, నాగయ్య, హన్మాండ్లు, ప్రకాష్, కాశిరాం, మదర్, సుదర్శన్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్ ,తిమ్మాపూర్ గ్రామ అధ్యక్షులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త వంద సభ్యత్వాలు పూర్తి చేసుకుని క్రియాశీల సభ్యత్వాన్ని పొందాలి : ఎంపీ రఘునందన్ రావు



పటాన్చెరు, (శుభోదయం న్యూస్):సంగారెడ్డి జిల్లా బిజెపిపార్టీ కార్యాలయంలో బిజెపి క్రియాశీల సభ్యత్వ నమోదు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ బసవపురం లక్ష్మీ నరసయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త వంద సభ్యత్వాలు పూర్తి చేసుకుని క్రియాశీల సభ్యత్వాన్ని పొందాలని, రానున్న వారం రోజులు కార్యకర్తల అందరూ క్రియాశీల సభ్యత్వానికి అర్హులు కావడం కోసం వంద సభ్యత్వాలను పూర్తి చేసుకోవాలన్నారు. ప్రతి బూత్ లో ఇద్దరు క్రియాశీల సభ్యత్వాలు తీసుకునే విధంగా పట్టణ మండల అధ్యక్షులు కృషి చేయాలని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న 10 సంవత్సరాలు పాలించిన నాయకులు రాజకీయాల పైన వైదొలగాలని అనిపిస్తుందని, కేటీఆర్, కేసీఆర్ రాజకీయాల్లో నుంచి వెళ్లినా.. తెలంగాణ ప్రజలకు ఎలాంటి నష్టం లేదని, అధికారం కోసం రాజకీయాలకు వచ్చారని, అధికారం వెళ్ళిపోగానే వారికి రాజకీయాల నుంచి వెళ్లిపోవాలని ఆలోచన కలుగుతుందని, గతంలో మీరు ఫామ్ హౌస్ నాటకాన్ని తీసుకొచ్చారని అన్నారు. అదే ఫామ్ హౌస్ నాటకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని, బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ మంత్రులు దీపావళి పటాకులు పేలుతాయని అరెస్టులు ఉంటాయని ప్రగల్బాలు పలికారని, దీపావళి పటాకులు ఫెలైకాని రాజకీయ అరెస్టులు పటాకులు పేలలేవని ఎద్దేవా చేశారు. దీపావళి పండుగ ముందు రోజున ఎవరైనా మందు పార్టీలు చేస్తారని, తెలంగాణలో ఎవరైనా మహిళలు మద్యం తాగుతారని, ఇది రేవు పార్టీ లేదా.. రావుల పార్టీ అని అన్నారు. పది మంది ఒక చేత చేరితే పది బాటిళ్లు మద్యం తాగుతారా.. అని అది ఒక బార్ లా ఉందని తెలిపారు. కేటీఆర్ పాదయాత్ర చేసిన మోకాల యాత్ర చేసినా.. తెలంగాణ ప్రజల నమ్మకం లేదన్నారు. బిజెపి కేంద్ర నాయకత్వాన్ని అప్పుడున్న ప్రభుత్వం ఫామ్ హౌస్ స్టోరీలు సృష్టించడం జరిగిందని గుర్తు చేశారు.

## స్వామివారిని దర్శించుకున్న మనోహర్ రావు దంపతులు..



రేగొండ, మండలం రిపోర్టర్ - మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): రేగొండ మండలంలోని కొడవటంచ గ్రామంలోని సుప్రసిద్ధ శ్రీ కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆరేహక్కుల పోరాట సమితి నాయకులు భలే రావు మనోహర్ రావు-పద్మ దంపతులు స్వామివారి దర్శించుకున్నారు. ఆలయంలో శనివారం నుంచి కార్తీక మాస ప్రత్యేక సామూహిక దిపోత్సవంలో పాల్గొనేందుకు ఆలయానికి చేరుకున్న మనోహర్రావు దంపతులు ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వారు లక్ష్మీ నరసింహ సన్నిధిలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్తీక సామూహిక దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. సందర్భంగా మనోహర్ రావు దంపతులు స్వామివారిని దర్శించుకోని మండల ప్రజలతో పాటు రైతులకు వర్షాలు పడి పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు మనోహర్రావు దంపతులు పేర్కొన్నారు..

## కుల గణన సర్వేతో సరికొత్త వెలుగులు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) నవంబర్-02: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్. కే. గార్డెన్స్ లో పెద్దపల్లి డిసిసి అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి కుల గణన సమగ్ర కుటుంబ సర్వే పై పెద్దపల్లి జిల్లా స్థాయి విస్తృత మరియు రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై సమగ్ర కుల గణన ద్వారా ఇంటింటి సర్వే అవశ్యకతను అలాగే ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీల విధంగా కుల గణన చేసి ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడప కి వెళ్లి సమగ్ర సర్వే అంశాలను నాయకులకు, కార్యకర్తలకు వివరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావుఅనంతరం ఎమ్మెల్యేలు పలు కుల సంఘాల నాయకులు మేధావులు కుల గణన పట్ల సలహాలను సూచనలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ వ్యవసాయ మార్కెట్ల చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు. ఈర్ల స్వరూపా. గండు సంజీవ్ తొట్ల తిరుపతి యాదవ్. మూల ప్రేమ్ సాగర్ రెడ్డి. కాదర్ల శ్రీనివాస్. బుషణవెన రమేష్ గౌడ్. సమా రాజేశ్వర్ రెడ్డి వేగొళం అబ్బయ్య గౌడ్. చిలుక సతీష్, గజవెన సదయ్య సురేష్ గౌడ్. అల్ల సుమన్ రెడ్డి పట్టణ కౌన్సిలర్లు రామగుండం కార్పొరేటర్లు మంథని నాయకులు. పలు కుల సంఘాల నాయకులు సభ్యులు. మహిళా సోదరీమణులు మరియు పెద్దపల్లి రామగుండం మంథని ధర్మపురి నియోజకవర్గాల ప్రజలు. ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : మంథని పట్టణంలోని శ్రీరామ్ నగర్ 4 వ వార్డు లో ఇంటింటి సర్వే సన్నద్ధత. వ్యవసాయం మార్కెట్ యార్డు, ఎం.సి.హెచ్ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రి నీ కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇంటింటి సర్వే కోసం హౌస్ లిస్టింగ్ పక్కాగా చేపట్టాలని వేరే బృందాలు సర్వే చేయాల్సి వచ్చిన ఎటువంటి ఇబ్బందులు రాకుండా మ్యాపింగ్ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఒక ఇంటిలో రెండు కుటుంబాలు ఉంటే వేర్వేరుగా వివరాలు సేకరించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్లు. గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం ఎక్కడ నష్టపోకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు.మంథనిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, ఆయుష్మాన్ భారత్ కు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ రోగులకు అందుతున్న సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్ వివరాలను కలెక్టర్ పరిశీలించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా అవసరమైన మేర మందులను ఎప్పటికప్పుడు పంపాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ వార్డ్ ఎక్స్ రే రూమ్ లను కలెక్టర్ పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించారు. ఆసుపత్రిలో చేపట్టిన రిన్నోవేషన్ పనుల పురోగతి తనిఖీ చేసి సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ తహసిల్దార్ రాజయ్య మున్సిపల్ కమిషనర్ మనోహర్ రామగుండం తహసిల్దార్ కుమార స్వామి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లూరులో మహిళా గ్రామీణ అభివృద్ది సంస్థ (వెలుగు ఆఫీస్ )లో జరిగిన ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం






గుడ్లూరు, (శుభోదయం న్యూస్): నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం గుడ్లూరులో మహిళా గ్రామీణ అభిరుద్ది సంస్థ (వెలుగు ఆఫీస్ )లో జరిగిన ఉల్లాస్ శిక్షణ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీడీవో వై వెంకటేశ్వర్లు హాజరయ్యారు ఈ యొక్క కార్యక్రమం కూటమి ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా 43మంది విఓఏ ల తో చేపట్టిన ఉల్లాస్. ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశ్యము గ్రామీణ ప్రాంతంలో గ్రూపు మహిళలు అభివృద్ధి చెందాల అనే లక్ష్యము తో ప్రతిష్టాత్మకం గా చేపట్టింది. ప్రతి విఓఏ గ్రామంలో ఎంతోమంది మహిళలు అక్షరాభ్యాసం లేక సంతకాలు కూడా చేతగాని పరిస్థితుల్లో గ్రామాల్లో ఉన్నవి. అలాంటివారు అభివృద్ధి చెందాల ఇది మహిళా ప్రభుత్వము కావున 15 సంవత్సరాలు పూర్తయిన ప్రతి మహిళకు ఉల్లాస్ లో శిక్షణ పూర్తి చేసి నిరక్షరాస్యులుగా ఉన్న వారిని అక్షర రాస్యులుగా అభివృద్ధి చేయడమే ఉల్లాస్ ద్వేయము విఓఏ గ్రూపులో వున్నా మహిళలును గుర్తించి పంచాయతీ కార్యాలయంలో. అంగన్వాడి సెంటర్లలోఉల్లాస్శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ %%. వెంకటేశ్వర్లు. ఏపీఎం. మంచికలపాటి చిన్నబాబు వెలుగు సీసీ జిలాని. సీసీ వెంకటస్వామి ఐసీడీఎస్ సూపర్ వైజార్ నీలంబారి మండల విఓఏ పాల్గున్నారు.

## పంచాయతీ కార్మికులకు

## నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన మూలగుంటపాడు సర్పంచ్!



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): మూలగుంటపాడు గ్రామ పంచాయతీలో పారిశుద్య కార్మికులకు దుస్తులు, పాదరక్షకులు మరియు నిత్యవసర వస్తువులను గ్రామ సర్పంచు డాక్టర్ శివ రామి రెడ్డి , కార్యదర్శి రామారావు లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఐనాబత్తిన రాజేష్ మరియు టీడీపీ నాయకుడు ఆర్ఎంపి శ్రీను పాల్గొన్నారు.

## బాలికలకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ రోటరీ క్లబ్ సింగరాయకొండ



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ): రోటరీ క్లబ్ సిగరాయకొండ ఆధ్వర్యంలో ఈరోజు ఆలకూర పాడు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుచున్న బాలికలకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి తన్నీరు బాలాజీ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రోటరీ క్లబ్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా చేస్తున్న సేవలను కొనియాడారు. బాలికలను ప్రోత్సహించుటకు సైకిళ్ళు పంపిణీ అభినందనీయమని, విద్యార్థినిలకు చదువుతోపాటు నూతన వస్తువులు ఉత్సాహాన్ని కలిగిస్తాయని తెలియజేశారు.రోటరీ క్లబ్ సింగరాయకొండ అధ్యక్షులు మాలె రంగారెడ్డి కొండపి నియోజకవర్గ పరిధిలో సింగరాయకొండ రోటరీ క్లబ్ పలు సేవా కార్యక్రమాలు చేస్తుందని, అవకాశం ఉన్నంత వరకు బాలికల విద్యాభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని అన్నారు.కాగా ఈరోజు ఉచిత సైకిల్ పంపిణీ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ -నార్త్ వారు సహకారం అందించారని తెలియజేసారు.రోటరీ క్లబ్ కార్యదర్శి పంతగాని వెంకటేశ్వర్లు విద్యార్థులకు విద్యాపరమైన సూచనలు ఇస్తూ వారి రక్షణ కొరకు ఉన్న హక్కులు వివరించి, చైల్డ్ హెల్ప్ లైన్ నంబరు 1098 మరియు 100 గురించి గుర్తు చేశారు.కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో రోటరీ క్లబ్ కోశాధికారి నాగసూరి వెంకట సుబ్బారావు,డి. కె. డి ప్రసాద్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ ఉగ్రకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన విశ్వనాధుని బ్రదర్స్



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్ ): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, మాజీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన చైర్మన్ విశ్వనాధుని సత్యనారాయణ సోదరుడు ప్రభు కుమారుని వివాహం సందర్భంగా ఆహ్వాన పత్రికను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేసిన విశ్వనాధుని బ్రదర్స్. డాక్టర్ ఉగ్ర ను ఆహ్వానించిన వారిలో విశ్వనాధుని రాజేంద్ర, విశ్వనాధుని ప్రభు, బైరెడ్డి జయరామిరెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రహిత రోడ్లు నిర్మాణమే సి ఎం చంద్రబాబు లక్ష్యం

### అభివృద్ధి సంక్షేమం సమానంగా

### ముందుకు తీసుకెళ్తున్నాం - సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ )గుంతలరహిత రోడ్లనిర్మాణమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని అభివృద్ధి సంక్షేమం సమానంగా ముందుకు తీసుకు వెల్తున్నామని మంత్రి సవితమ్మ తెల్పారు.రాష్ట్రంలో గుంతలు లేని రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పెనుకొండ నియోజకవర్గం కేంద్రం సమీపంలోని తిమ్మాపురం వద్ద గుంతలు పడ్డ రోడ్లు ను మంత్రి సవితమ్మ మరమ్మతులు చేపట్టి గుంతలకు తారువేసి ప్రారంభించారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతు గత 5 ఏళ్ళుగా వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో గుంతలుగా మారిన రోడ్లను బాగుచేసే కార్యక్రమం ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. రోడ్ల గుంతలు పూడ్చే పనులను అధికారులు ద్వారా చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మత్తులకు 826 కోట్లు రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంజూరు చేశారని, పెనుకొండ నియోజకవర్గంలో పలుచోట్ల సుమారు రూ.85 లక్షల రూపాయలు నిధులు కేటాయించారని సంక్షేమం అభివృద్ధి సమానంగా తీసుకెళు_న్నామని మంత్రి సవితమ్మ తెల్పారు. గత ప్రభుత్వంలో రోడ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.ఎక్కడ చూసినా గుంతలు దర్శనం ఇస్తున్నామని కనీసం తట్టెడు మట్టి కూడా పోసిన పాపానపోలేదని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ, ఆర్ అండ్ బి అధికారులు టిడిపి నాయకులు పట్టణ కన్వీనర్ శ్రీరాములు,రూరల్ కన్వీనర్ సిద్దయ్య,టిడిపి మహిళానాయకులు లక్ష్మిదేవి,రమణమ్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కందికుంట

## భారీగా తరలివచ్చిన టిడిపి నేతలు కార్యకర్తలు




తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్ ):తనకల్లు మండలంలో రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసిన నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మరియు జిల్లా టిడిపి అధ్యక్షులు అంజనప్ప తనకల్లు మండలం బాలసముద్రం పంచాయితీలో అమడుగూరు రోడ్డు చెక్ పోస్టు వద్ద నుంచి కంచరవారిపల్లి వరకు రోడ్డు గుంతలు పూడిసే కార్యక్రమంలో భాగంగా శనివారం



ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గుంతలు లేని రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. కందికుంట మాట్లాడుతూ::- రాష్ట్రంలో గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ కోసం రోడ్డు గుంతలు మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయడంతో సౌకర్యంగా తమ గమ్యస్థానాలు చేరుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు అంజన్నప్ప, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణం, క్లస్టర్ ఇంచార్జ్ మల్లికార్జున, ఆర్ అండ్ బి అధికారులు డిఇ జె ఈ కాంట్రాక్టర్ కృష్ణమోహన్ నాయుడు,మల్లెపూల రవి జనసేన కొట్టి కుమార్ గిరిధర్ నాయుడు, సర్పంచ్ మూడే కాంతమ్మ, శ్రీధర్ రెడ్డి, వార్డు నెంబర్ దాము వేణుగోపాల్ నాయుడు, తెలుగు యువత నాయకులు వాల్మీకి అశోక్ సోంపాల్ అఖిల్ కిషోర్, కుమార్ గౌడ్ పులి కంటి నరసింహులు, కోరే గణేష్ మధుకర్ నాయుడు, చెక్కవారిపల్లి కిష్టప్ప వెంకటనారాయణ, రవీందర్ రెడ్డి ఎస్సీ సెల్ చిన్నప్ప బీసీ సెల్ కోర్ మహేష్, ఉత్తన్న నాయక్, రామాంజనేయులు రెడ్డి, శ్రీరాములునాయక్,మహబూబ్ బాషా శివరాము,హరినాయక్, చంద్రప్ప,రమణ,వెంకటేష్, వెంకటరమణ, తిమ్మరాజు, శ్రీనివాసులు, శివ రాజు, గంగులప్ప. తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ని ఘనంగా సన్మానించిన....

### కెశోరం కాంట్రాక్టు కార్మిక సంఘం

### మాజీ అధ్యక్షులు & డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) : పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ గా అన్నయ్య గౌడ్ గారిని నియమించడం జరిగింది, పెద్దపల్లి లో అంతటి అన్నయ్య గౌడ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన సూర సమ్మయ్య గారు, ఈ కార్యక్రమంలో కొలిపాక సుజాత కౌన్సిలర్, లావణ్య- నాగరాజు జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ ఉప- అధ్యక్షురాలు, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తలారి శంకర్, వేల్పుల రాజ్ కుమార్, మంచినీళ్ల భాస్కర్, డాక్టర్ తిరుపతి, చిలగని రాజేష్ , రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## చిన్న బాబు సయ్యద్ హైమాన్ ను పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్): గోదావరిఖని పట్టణంలో శనివారం రోజున ప్రభుత్వ హాస్పటల్ కి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ గారు వెళ్లి రెండు రోజుల క్రితం మజీద్ కార్నర్ కి చెందిన 3 సంవత్సరాల చిన్న బాబు సయ్యద్ హైమన్ ఇంటిముందు ఆడుకుండగా వీధి కుక్కలు ఐదారు మీద పడి గాయాలపాలు చేసిన సయ్యద్ హైమన్ కుటుంబాన్ని పరామర్శించి సరైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆదేశించినారు వీరి వెంట కార్పొరేటర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టీయూసీ మినిమం వెజ్ బోర్డు చెర్మన్ ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్ (శుభోదయం న్యూస్) : గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో ఐ ఎన్ టీయూసీ మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ తీవ్ర జ్వరంతో ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ అయినా విషయం తెలుసుకొని వెళ్లి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని పరామర్శించి, హాస్పటల్ సిబ్బందికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు వీరి వెంట కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేయాలి

## బహుజన చైతన్యవేదిక అధ్యక్షులు శివరామక్రిష్ణ



శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రజాస్వామ్యదేశంలో ప్రభుత్వాలు ప్రజలకోసం పనిచేయాలని బహుజన చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామక్రిష్ణ తెల్పారు.ఆగిలి మండలంలోని హేలూడి గ్రామంలో గత నాలుగు సంవత్సరాల నుండి ఒక బహుజనుడైన ఈరన్న నివాస ప్రాంతం గురించి పక్కింటి వారు ఇబ్బంది పెడుతున్నారని విషయం తెలుసుకొని బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో బిసివి వ్యవస్థాపక అధ్యక్షులు శివరామక్రిష్ణ,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్ అండ్ మోంటరింగ్ కమిటీ కమిటీ సభ్యులు బీచిగానిపల్లి రామాంజినప్ప లు ఆ గ్రామానికి వెల్లి ఈరన్న నివాస ప్రాంతాన్ని పరిశీలించి మండల తాసిల్దార్ ని కలుసుకొని బాధితునికి న్యాయం చేయాలని, అమాయకులైన ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పడం మంచిదికాదని,ఒక చిన్న సమస్య కోసం 4 సంవత్సరాలు తిప్పుకోవడం సరైన పద్ధతి కాదని తెల్పారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల కోసమే ప్రభుత్వాలు పనిచేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేసామని తెల్పారు. వారం లోపు ఈ సమస్య పరిష్కరించాలని లేకపోతే ఆఫీస్ దిగ్బంధం చేస్తామని తెల్పామన్నారు. మండల తాసిల్దార్ స్పందిస్తూ తప్పకుండా సమస్య పరిష్కారిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెల్పారు. ఈ గ్రామంలో నివాస ప్రాంతాలు పరిశీలించినప్పుడు అభివృద్ధి అనేది అందని ద్రాక్ష వలె ఉంటే కనీసం ఈ గ్రామంలో మౌలిక సదుపాయాలు లేకపోవడం నిజంగా ఈ గ్రామాలు ఈ దేశ ప్రజాస్వామ్యంలో భాగమేనా అనే ఆశ్చర్యం కలిగిస్తుంది ఈ దేశంలో ప్రతి ఒక్క ప్రాంతంలోనూ ప్రజలందరికీ సమన్యాయం జరగాలని రాజ్యాంగం చూసిస్తుంటే మరి ఎందుకు పాలకులు ప్రభుత్వాలు ఈప్రాంతాల అభివృద్ధికి ఆలోచించట్లేదు అన్నారు. ఓట్లు వేసిన ప్రజల కోసం పాలకులు పనిచేయాలన్నారు. కనీసం ఇప్పటినుంచి అయినా ఇటువంటి ప్రాంతాల అభివృద్ధి గురించి ప్రభుత్వాలు ఆలోచించాలని,నిరుపేదలైన అమాయక ప్రజలు చిన్న చిన్న సమస్యలకు వేళ్ళ రూపాయలు నుండి లక్షలు ఖర్చు చేయడం చూస్తుంటే వీరు సంపాదించిన సంపాదన ఇటువంటి సమస్యల కోసం ఖర్చు చేస్తే ఇటువంటి వారి ఆర్థిక పరిస్థితులు దైయనీయంగా తయారై వీరు పిల్లలకు ఉన్నత విద్యలు చెప్పించే అవకాశం కూడా లేకుండా పోతున్నదన్నారు.ఈ సమస్య కోసం ఈరన్న లక్ష రూపాయలు వరకు ఖర్చు చేసిశాడనే విషయం తెలుసుకొని మనసు కలిసి వేసిందన్నారు. భవిష్యత్తులో ఏ సమస్యకైనా కూడా ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టొద్దని నీ సమస్య తప్పకుండా మేము పరిష్కరిస్తామని శివరామకృష్ణ, రామాంజినప్ప హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బహుజనచైతన్య వేదిక పెనుకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పైడేటి రామదాస్, సోషల్ మీడియా ఇన్చార్జ్ హిందూపూర్ సుధీర్, మడకశిర రవి హేలుడి భీమ్రాజ్,ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన ఈవో జివి అరవింద



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం లోని అయ్యప్ప స్వామి ఆలయం, ఆకులవీధి పరిసరాల్లో డ్రైనేజీ నిండి రోడ్డుపై మురుగు కాలువ ప్రవహిస్తున్న



విషయాన్ని స్థానికులు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఉప్పలపాటి హరిబాబు, టిడిపి నాయకులు మెంటా నరసింహారావుకు చేరవేయగా వారు పంచాయతీ కార్యదర్శి జీవి అరవింద కు సమాచారం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన ఈవో పంచాయతీ సిబ్బంది సహకారంతో డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. సమస్య విన్న వెంటనే స్పందించి ప్రత్యక్షంగా డ్రైనేజీ సమస్యను పరిశీలించి, సమస్యను పరిష్కరించిన ఈవో అరవింద్ ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పాండురంగస్వామి దేవాలయ నిర్మాణమునకు 10 లక్షలు విరాళం



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):పట్టణంలోని ప్రధాన కూడలిలో గల శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయంలో నూతన నిర్మాణ కట్టడాలు కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త, లయన్స్ క్లబ్ సేవకులు, శ్రీనివాస నగర్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు చెన్నం శెట్టి జగదీష్ పదివేల లక్షల రూపాయల విరాళమును ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా పాండురంగ స్వామి ఆలయ కమిటీ వారికి వారి కుటుంబానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు.

## అనారోగ్యంతో వడ్డి గంగరాజు మృతి- నివాలులర్పించి

## రూ.10వేలు ఆర్థిక సహాయం అందించిన సామకోటి ఆదినారాయణ



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య(శుభోదయం న్యూస్ ):శ్రీసత్యసాయి జిల్లా నల్లమాడ మండలంలో వడ్డె గంగరాజు అనారోగ్యం తో మృతిచెందారు.ఈవిషయం తెల్సుకున్న శ్రీసత్యసాయి జిల్లా టీడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ వడ్డె గంగరాజు మృతదేహంకు పూలమాలవేసి నివాలులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. సామకోటితో పాటు స్థానిక తెలుగుదేశం నాయకులు, మండల కన్వీనర్ మైలే శంకర్, బుట్టి నాగభూషణ్ నాయుడు, చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు.. 19 జిల్లాల్లో ఎల్లో అలర్ట్



అకాల వర్షాలు అధికారులను, ప్రజలను ఇబ్బంది పెడుతుంటాయి. తమిళనాడులోని 19 జిల్లాలకు రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం (ఆర్ఎంసి) ప్రజలను అప్రమత్తం చేసింది.

### ముందుగానే ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

**న్యూఢిల్లీ,:** వాతావరణ శాఖ నుండి ఒక ప్రకటన ప్రకారం, తుఫాను సముద్రం మీదుగా ఎగువ వాయు ప్రసరణ కారణంగా ఈ జిల్లాల్లో గణనీయమైన వర్షాలు కురుస్తాయని అంచనా. కోయంబత్తూర్, తిరుప్పూర్, నీలగిరి, మధురై, ఈరోడ్, విరుదునగర్, తేని, దిండిగల్, తెన్‌కాసి, తిరునల్వేలి, కన్యాకుమారి, కృష్ణగిరి, రామనాథపురం, ధర్మపురి, సేలం, నమక్కల్, కరూర్, తూత్తుకుడి, శివగంగ జిల్లాలు తుఫాను ప్రభావిత జిల్లాలుగా ఉన్నాయని ప్రకటన పేర్కొంది. తమిళనాడు తీరప్రాంతంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది, అయితే నవంబర్ 7 వరకు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. నవంబర్ 8 నుండి 14 వరకు, సాధారణం కంటే సాధారణం కంటే కొంచెం ఎక్కువ వర్షపాతం తమిళనాడులోని పలు ప్రాంతాల్లో సూచన. 35-45 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, దక్షిణ తమిళనాడు తీరం, గల్ఫ్ ఆఫ్ మన్నార్ మరియు కెమరూన్ ప్రాంతం చుట్టూ గాలులు గంటకు 55 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వచ్చే 48 గంటలపాటు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. ఈశాన్య రుతుపవనాలు భారీ వర్షాలు కురుస్తాయి. అక్టోబరు 17న ప్రారంభమైన ఈశాన్య రుతుపవనాలు ఇప్పటికే తమిళనాడులో భారీ వర్షాలు కురిశాయి. అక్టోబర్-డిసెంబర్ సీజన్‌లో, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతం-కేరళ, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌తో సహా-దీర్ఘకాలిక సగటు వర్షపాతం 33.4 సెం.మీలో 112 శాతం పొందవచ్చని IMD అంచనా వేసింది. డెంగ్యూ, మలేరియా, లెప్టోస్పిరోసిస్, ఇన్‌ఫ్లుఎంజా వంటి అంటువ్యాధుల వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని తమిళనాడు ఆరోగ్య శాఖ ప్రజలను కోరింది. జనవరి 2024 నుండి, తమిళనాడులో 18,000 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. డెంగ్యూ, మలేరియా, లెప్టోస్పిరోసిస్, ఇన్‌ఫ్లుఎంజా మరియు ఇతర వ్యాధుల కేసులను గుర్తించడానికి ఆరోగ్య శాఖ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వర్షాకాల ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసింది. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి కారకం ద్వారా వచ్చే వ్యాధులను డిపార్ట్‌మెంట్ నిశితంగా పరిశీలిస్తోందని ఆరోగ్య మంత్రి సుబ్రమణియన్ ఉద్ఘాటించారు. తమిళనాడులో మొత్తం డెంగ్యూ కేసుల్లో 57 శాతం ఈ జిల్లాల్లోనే నమోదవుతున్నాయి. నీటి ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టేందుకు కాచిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు సూచించారు.

## శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలు.. పెరిగిన రద్దీ



**అమరావతి,:** ద్వాదశ జ్యోతిర్లింగమైన శ్రీశైలం మల్లికార్జునస్వామి క్షేత్రంలో కార్తీక మసోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.. నేటి నుండి కార్తీక మాసోత్సవాలు ప్రారంభం కాగా.. డిసెంబర్ 1 వతేదీ వరకు జరగనున్నాయి.. కార్తీక మసోత్సవాల ప్రారంభంలో భాగంగా వేకువజామనే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయ ముందు ఉన్న గంగాధర మండపం వద్ద అలానే క్షేత్రంలో పలు చోట్ల కార్తీక దీపాలు వెలిగించి కార్తీక నోములు నోచుకుంటున్నారు.. అనంతరం శ్రీస్వామి అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్స్ క్యూ కంపార్టుమెంట్ లలో ఓం:నమశ్శివాయ పంచాక్షరి మంత్రాన్ని జపిస్తూ బారులు తీరారు.. మరోవైపు.. క్యూ కంపార్టుమెంట్ లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా శ్రీశైలం ఆలయం ఇంఛార్జ్ ఈవో చంద్రశేఖర్ రెడ్డి ముందస్తు ఏర్పాట్లు చేశారు. రద్దీ దృష్ట్యా భక్తులందరికి శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. దీనితో శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు ఒక గంట సమయం పడుతుంది. అలానే క్యూలైన్స్ లో వేచి వుండే భక్తులకు అల్పాహారం, బిస్కెట్లు, పాలు, మంచినీరు అందిస్తున్నారు.. మరోవైపు.. దేవస్థానం ఉద్యోగులకు కార్తీకమాసం ప్రత్యేక విధులు కూడా కేటాయించారు. అయితే నేడు కార్తీకమాసం మొదటి రోజు అలానే వారాంతం కావడంతో భక్తులు రద్దీ స్వల్పంగా పెరిగింది. కార్తీకమాసంలో ప్రభుత్వ సెలవులు, కార్తీకపౌర్ణమి, శని, ఆది, సోమ, ఏకాదశి రోజులలో శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే ఉంటుందని మిగిలిన సాధారణ రోజులలో రోజుకు మూడు విడతలుగా సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనాలు అందుబాటులో ఉంచామని భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్స్ పొందవచ్చని ఇంఛార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు.

## డాక్యుమెంట్ మిస్సింగ్...

ఏలూరు జిల్లా నూజివీడు డివిజన్ పరిధిలోని ముసునూరు మండలం గోపవరం గ్రామం మాలపల్లికి చెందిన కర్ర మందాకిని వైఫ్ ఆఫ్ సత్యనారాయణ, డోర్ నెంబర్ 8 డాష్ 9 -/ 31 .3. 2022 తేదీన రిజిస్ట్రేషన్ చేయబడిన డాక్యుమెంట్ నెంబర్ 3335 /2022 గల డాక్యుమెంట్ దివి చక్ర వాహనంపై తిరిగి గోపవరం వస్తుండగా మార్గమధ్యలో పోయింది. డాక్యుమెంట్ నెంబరు ఏసి లాయర్ తో నోటరీ చేయించి ఎవరికైనా దొరికితే వెంటనే మా నెంబర్ కు కాల్ చేయవలసిందిగా కోరడమైనది. ఫోన్ నెంబర్ 8688155955




# సైబర్ సవాలు



అమృతంతో పాటు హాలాహలం పుట్టిందట. సౌకర్యాలెన్నో తెచ్చిన డిజిటల్ సాంకేతికత విసురు తున్న తాజా సవాళ్ళను చూస్తే అదే గుర్తొస్తుంది. రెచ్చిపోతున్న సైబర్ మోసగాళ్ళు, పెచ్చుమీరు తున్న డిజిటల్ స్కామ్‌ల సంఖ్యే అందుకు తార్కాణం. 'డిజిటల్ అరెస్ట్ మోసాల' బారినపడి ఓ రిటైర్డ్ ప్రొఫెసర్ రూ. 75 లక్షలు, ఓ పారిశ్రామికవేత్త రూ. 7 కోట్లు నష్టపోయిన కథనాలు అమాయ కుల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. చదువు లేని సామాన్యుల దగ్గర నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు చిన్నాపెద్దా తేడా లేకుండా అందరూ తమ కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్న వైనం అప్రమత్తం కావాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. కొత్త సాంకేతికత వచ్చినప్పుడల్లా కొత్త రకం మోసాలూ అంతే వేగంగా ప్రభవించడం ఆది నుంచీ ఉంది. అయితే, అడ్డుకట్ట వేసినప్పుడల్లా మోస గాళ్ళు సైతం తెలివి మీరి కొత్త రీతుల్లో, మరింత సృజనాత్మకంగా మోసాలు చేయడమే పెను సవాలు. అనేక అంశాలతో ముడిపడ్డ దీన్ని గట్టిగా తిప్పికొట్టాలంటే ఏకకాలంలో అనేక స్థాయుల్లో చర్యలు చేపట్టాలి. అందుకు ప్రజా చైతన్యంతో పాటు ప్రభుత్వ క్రియాశీలత ముఖ్యం. సాక్షాత్తూ భారత ప్రధాని సైతం తన నెల వారీ 'మన్ కీ బాత్' రేడియో ప్రసంగంలో తాజాగా ఈ 'డిజిటల్ అరెస్ట్ మోసాల' గురించి ప్రస్తావించారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. బాధితులను ముందుగా ఫోన్‌లో సంప్రతించడం, మీ ఆధార్ నంబర్ - ఫోన్ నంబర్‌పై వెళుతున్న డ్రగ్స్ పార్సిల్‌ను పట్టుకున్నామనడం, ఆపై వాట్సప్, స్కైప్‌లలో వీడియో కాల్‌కు మారడం, తాము నిజమైన పోలీసులమని నమ్మించడం, నకిలీ పత్రాలు చూపి 'డిజిటల్ అరెస్ట్' చేసినట్టు బాధితులను భయపెట్టడం, ఆఖరికి వారి కష్టార్జితాన్ని కొల్లగొట్టడం 'డిజిటల్ అరెస్ట్ మోసాల' వ్యవహారశైలి. మోసగాళ్ళు తమను తాము పోలీసులుగా, సీబీఐ అధికారులుగా, మాదకద్రవ్యాల నిరోధక శాఖకు చెందినవారిగా, రిజర్వ్ బ్యాంక్ అధికారులుగా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులుగా, చివరకు జడ్జీలమని కూడా చెప్పుకుంటూ... అమాయకులపై మానసికంగా ఒత్తిడి తెచ్చి, భయభ్రాంతులకు గురి చేసి ఆఖరికి వారి నుంచి లక్షల రూపాయల కష్టార్జితాన్ని అప్పనంగా కొట్టేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ స్కామ్, ట్రేడింగ్ స్కామ్, పెట్టుబడుల స్కామ్, డేటింగ్ యాప్‌ల స్కామ్... ఇలా రకరకాల మార్గాల్లో సైబర్ ముఠాలు రెచ్చిపోతున్నాయి. ఏటేటా ఈ మోసాలు పెరుగు తున్నాయి. ఒక్క ఈ ఏడాదే కొన్ని వేల డిజిటల్ అరెస్ట్ మోసాలు వెలుగులోకి వచ్చాయి. రోజూ లెక్కకు మిక్కిలిగా నమోదవుతున్న ఈ సైబర్ నేరాల గణాంకాలు చూస్తే కళ్ళు తిరుగుతాయి. 2021లో 4.52 లక్షల ఫిర్యాదులు వస్తే, 2022లో 9.66 లక్షలు, గత ఏడాది 15.56 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇక, ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లోనే ఏకంగా 7.4 లక్షల ఫిర్యాదులు అందా యని నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్సీఆర్పీ) కథనం.ఆర్థిక నష్టానికొస్తే జనవరి - ఏప్రిల్ మధ్య డిజిటల్ మోసాల వల్ల భారతీయులు రూ. 120 కోట్ల పైగా పోగొట్టుకున్నారు. అలాగే, ట్రేడింగ్ స్కామ్‌లలో రూ. 1420.48 కోట్లు, పెట్టుబడుల స్కామ్‌లలో రూ. 222.58 కోట్లు, డేటింగ్ స్కామ్‌లలో రూ. 13.23 కోట్లు నష్టపోవడం గమనార్హం. చిత్రమేమిటంటే, ఈ డిజిటల్ మోసాల్లో దాదాపు సగం కేసుల్లో మోసగాళ్ళు మయన్మార్, లావోస్, కాంబోడియాల నుంచి కథ నడిపినవారే! గమనిస్తే, గత పదేళ్ళలో భారతీయ మధ్యతరగతి వర్గం వార్షికాదాయం లక్షన్నర - 5 లక్షల స్థాయి నుంచి రూ. 2.5 - 10 లక్షల స్థాయికి మారిందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నివేదిక. సహజంగానే ఆర్థిక స్థాయితో పాటు మధ్యతరగతి అవసరాలు, ఆకాంక్షలూ పెరిగాయి. కాలంతో పాటు జీవితంలోకి చొచ్చుకువచ్చిన డిజిటల్ సాంకేతికతను అందరితో పాటు అందుకోవాల్సిన పరిస్థితి. డిజిటల్ అక్షరాస్యత లేకపోయినా డిజిటల్ చెల్లింపు వేదికలు సహా అన్నీ అనివార్య మయ్యాయి. అయితే, సౌకర్యంతో పాటు సవాలక్ష కొత్త సవాళ్ళనూ ఆధునిక సాంకేతికత విసిరింది. అవగాహన లేమితో సామాన్యుల మొదలు సంపన్నుల దాకా ప్రతి ఒక్కరూ మోసపోతున్న ఘటనలు ఇటీవల పెరిగిపోతున్నది అందుకే. జీవితమంతా కష్టపడి కూడబెట్టుకున్న సొమ్ము ఇలా మోసాల పాలవుతుండడంతో మధ్యతరగతి సహా అందరిలోనూ ఇప్పుడు భయాందోళనలు హెచ్చాయి. దీన్ని ఎంత సత్వరంగా, సమర్థంగా పరిష్కరిస్తామన్నది కీలకం. ప్రధాని చెప్పినట్టు 'డిజిటల్‌గా అరెస్ట్' చేయడమనేదే మన చట్టంలో లేదు. అసలు ఏ దర్యాప్తు సంస్థ విచారణకు ఫోన్ కాల్, వీడియో కాల్ ద్వారా సంప్రతించదు. కానీ, అలా అబద్ధపు అరెస్ట్‌తో భయపెట్టి డబ్బు గుంజడం మోసగాళ్ళ పని. అది జనం మనసుల్లో నాటుకొనేలా చేయాలి. డిజిటల్ నిరక్షరాస్యతను పోగొట్టి, సాంకేతికతపై భయాలను తొలగించాలి. సరిగ్గా వాడితే సాంకేతికతలో ఉన్న లాభాలెన్నో గ్రహించేలా చూడాలి. క్షణకాలం సావధానంగా ఆలోచించి, అప్రమత్తమైతే మోస పోమని గుర్తించేలా చేయాలి. ఒకవేళ మోసపోతే, ఎక్కడ, ఎలా తక్షణమే ఫిర్యాదు చేసి, సాంత్వన పొందాలన్నది విస్తృత ప్రచారం చేయాలి. మోసాలను అరికట్టి, అక్రమార్కుల భరతం పట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలను చేపట్టాలి. మన సైబర్ భద్రతా వ్యవస్థను ఎప్పటికప్పుడు తాజా అవస రాలకు అనుగుణంగా నవీకరించాలి. అన్ని రకాల సైబర్ నేరాలపై చర్యల్లో సమన్వయానికి కేంద్రం ఇప్పటికే ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐసీ4)ను నెలకొల్పింది. తీరా దాని పేరు మీదే అబద్ధాలు, మోసాలు జరుగుతున్నందున అప్రమత్తత పెంచాలి. అవసరంతో పని లేకుండా వ్యక్తిగత సమాచారాన్ని అన్నిచోట్లా అడగడాన్నీ, అందించాల్సి రావడాన్నీ నివారించాలి. ఎంతైనా, నిరంతర నిఘా, నిర్దిష్టమైన అవగాహన మాత్రమే సైబర్ మోసాలకు సరైన విరుగుడు.

# ఎట్టకేలకు కదలిక?!



నాలుగేళ్ళ జాప్యం తరువాత ఎట్టకేలకు రథం కదులుతున్నట్టుంది. దేశంలో పదేళ్ళకు ఒకసారి చేయాల్సిన జనగణన ఎలాగైతేనేం వచ్చే 2025లో ముందడుగేసే సూచనలు కనిపిస్తున్నాయి. కేంద్ర సర్కార్ అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నట్టు వినిపిస్తోంది. 2026 మార్చి నాటికి ఆ గణాంకాలు అందుబాటులోకి వస్తాయట. 2011 తర్వాత మళ్ళీ ఇన్నేళ్ళకు జరగనున్న ఈ జనగణన, అది అందించే సమాచారం విధానపరమైన నిర్ణయాలు తీసుకొనేందుకు కీలకం. అందుకే, ఇప్పటికైనా ఈ బృహత్ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టాలనుకోవడం ఆహ్వానించదగిన విషయం. ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పనతో పాటు పలు రాజకీయ నిర్ణయాలకూ ఈ జనగణన భూమిక కానుంది. జనగణనతో పాటు పనిలో పనిగా కులగణన కూడా జరపాలనే డిమాండ్ ఊపందుకుంది. అలాగే, ఇకపై 2025ను ప్రాతిపదికగా తీసుకొని ప్రతి దశాబ్దం మొదట్లో జరపాల్సిన జనగణన తాలూకు కాలరేఖను 2035, '45... అలా మారుస్తారనే మాటా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉంది. అవసరమైతే అఖిలపక్ష భేటీ జరపాలనే వాదన వస్తున్నది అందుకే. 1881 నుంచి నిర్వహిస్తున్న ఈ జనాభా లెక్కల ప్రక్రియ అసలు 2021లోనే జరగాల్సింది. అయితే, రాజ్యాంగ రీత్యా కేంద్రం పరిధిలోని ఈ ప్రక్రియను కోవిడ్-19 కారణంగా సర్కారు వాయిదా వేసింది. ఆ పైన కరోనా పోయినా ఈ బృహత్తర బాధ్యత నెరవేర్చడానికి మోదీ సర్కార్ ఎందుకో ఉత్సాహం చూపలేదు. పాత కాలపు జనాభా లెక్కలతో ప్రస్తుత ప్రజా అవసరాలను ఎలా తెలుసు కుంటారన్న విమర్శలకూ గురైంది. ఎందుకంటే, కేవలం తలల లెక్కగా కాక జనాభా హెచ్చు తగ్గుల ధోరణులతో పాటు, సామాజిక, ఆర్థిక పరిస్థితులను సైతం అర్థం చేసుకోవడానికి జనగణన కీలకసూచిక. ప్రభుత్వ ప్రాధాన్యాల నిర్ణయం, వనరుల కేటాయింపు, సంక్షేమ పథకాల రూపకల్ప నకు ఉపకరించే సమగ్ర సమాచార సమాహారం. దేశంలోని సంక్లిష్టమైన సామాజిక సమస్యల పరిష్కారానికి ఓ కరదీపిక. కచ్చితమైన సమాచారం ద్వారానే విద్య, వైద్యం, గృహనిర్మాణం, ప్రాథమిక వసతుల్లో అన్ని ప్రాంతాల్లో సమానాభివృద్ధికి సర్కారు జోక్యం చేసుకొనే వీలుంటుంది. అదే సమయంలో రాజకీయ పర్యవసానాలూ అనేకం. నియోజకవర్గాల పునర్విభజనకూ, జనాభా లెక్కలకూ లింకుంది. "2026 తరువాత జరిగే తొలి జనగణన" ఆధారంగా చట్టసభలలో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని 2002లోనే అప్పటి వాజ్‌పేయి సర్కార్ నిర్ణయించింది. అందువల్ల రాజకీయాల రూపురేఖలను మార్చే జనగణన చర్చోపచర్చలకు కారణమవుతోంది. బీజేపీకి ఆది నుంచి దక్షిణాది కన్నా ఉత్తరాదిలోనే బలం, బలగం ఎక్కువ. జనగణన అనంతరం జనసంఖ్య ఆధారంగా పునర్విభజన జరిగితే... కట్టుదిట్టంగా జనాభా నియంత్రణ చర్యలు చేపట్టిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. పార్లమెంట్ స్థానాల సంఖ్య దక్షిణాదిలో తగ్గి, ఉత్తరాదిలో పెరుగు తుంది. అది కాషాయపార్టీకి అనుకూలంగా మారుతుందనే అనుమానం ఉంది. ప్రజాస్వామ్యమంటే ప్రజాసంఖ్యకు సిసలైన రీతిలో ప్రాతినిధ్యం వహించాలన్నది నిజమే. అంత మాత్రాన కుటుంబ నియంత్రణ పాటించనందుకు గాను అధికారం ఉత్తరాది వైపు మొగ్గడమూ సమర్థనీయం కాదు. 1951 నుంచి మన జనగణనలో ఎస్సీ, ఎస్టీలు మినహా మిగతా కులాల లెక్కలు వేయడం లేదు. కానీ, కులాల వారీ జనాభా ఆధారంగా మెరుగైన ప్రాతినిధ్యం, వనరుల కేటాయింపు జరగాలన్నది దీర్ఘకాలిక డిమాండ్. ఈ న్యాయమైన ప్రజాకాంక్షను కేంద్రం ఇప్పటికైనా పట్టించుకొని తీరాలి. అలాగే, లెక్కల్లో ఆడవాళ్ళ సంఖ్య తేలడంతో చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలుకు మెరుగైన ప్రాతిపదిక సిద్ధమవుతుంది. వీటి వల్ల సామాజిక న్యాయం, సమ్మిళిత ఆర్థిక పురోగతి, స్త్రీ - పురుష సమానత్వ స్పృహతో విధాన నిర్ణయానికీ వీలు చిక్కుతుంది. పైగా, ఈ పర్యాయం జనాభా లెక్కలు తొలిసారిగా డిజిటల్ విధానంలో జరగనున్నందున వివరాలు, విశేషాలు మరింత నిక్కచ్చిగా, వేగంగా అందవచ్చు. సాధారణంగా ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 మధ్య ముందస్తు పరీక్షగా జనాభా లెక్కల సన్నాహక ప్రక్రియ జరుపుతారు. మరుసటేడు ఫిబ్రవరిలో అసలు లెక్కలు జరుపుతారు. 2021 జనాభా లెక్కల కోసం 2019లోనే ఆ ప్రీ-టెస్ట్ జరిపినా, జాప్యమైనందున మళ్ళీ ప్రీ-టెస్ట్ జరపవచ్చు. అధికారిక ప్రకటనతోనే ఈ సందేహాలకు సమాధానాలు దొరుకుతాయి. అత్యవసరం, అనివార్యమైనప్పటికీ, జనగణన అంశంలో దేశంలో చేపట్టాల్సిన చర్యలూ కొన్ని ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజనలో ఒకరికి మోదం, వేరొకరికి ఖేదం కలగరాదంటే... అమెరికా ఫక్కీలో మన వద్దా వివిధ రాష్ట్రాల మధ్య విద్య, ఉపాధి నిమిత్తం అంతర్గత వలసలను ప్రోత్సహించడం జనసంఖ్య సమతుల్య పంపిణీకి ఒక మార్గమని నిపుణుల మాట. అదే సమయంలో స్థానిక భాష, సంస్కృతుల్లో వలసదారులు కలగలసిపోయేలా ఇంగ్లీషు, హిందీ, స్థానిక భాష - అనే త్రిభాషా సూత్రాన్ని దేశవ్యాప్తంగా అనుసరించాలని మరో సూచన. హిందీ మాట్లాడే ఉత్తరాది రాష్ట్రాల వారు సైతం కచ్చితంగా మరో భారతీయ భాష నేర్చుకోవాలనే నియమం ద్వారా భాష, ప్రాంతాలకు అతీతంగా అందరినీ దగ్గర చేయవచ్చు. వెరసి, సమతుల్య జనాభా పంపిణీ, సాంస్కృతిక స్నేహవారధి సాయంతో ఆర్థికంగా, సామాజికంగా సంతులిత ప్రాంతీయాభివృద్ధికి బాటలు వేయవచ్చు. ఈసారికి 2025లో చేసినా, ఇకపై మునుపటిలానే ప్రతి దశాబ్ది ఆరంభంలోనే ఈ ప్రక్రియ చేపట్టడం మేలు. ఏమైనా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలి. ప్రాంతీయ ప్రయోజనాల్లో సమతూకం పాటించాలి. పరస్పర విశ్వాసంతో పాటు పూర్తి చిత్తశుద్ధి అందుకు అవసరం.

# అమెరికా కొత్త ఆంక్షలు!



అనుకున్నది సాధించటం కోసం, మాట వినని దేశాలను దారికి తెచ్చుకోవటం కోసం ఆంక్షల అస్త్రాన్ని ప్రయోగించటం అమెరికాకు అలవాటైన విద్య. దాన్ని సహేతుకంగా వినియోగిస్తున్నామా... ఆశించిన ఫలితాలు వస్తున్నాయా దుష్పరిణామాలు పుట్టుకొస్తున్నాయా అనే ఆలోచన దానికి ఎప్పుడూ రాలేదు. 'ప్రపంచంలో అగ్రజులం, మన మాట చెల్లుబాటు కావాలంతే...' అన్న పట్టింపే అధికం. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధానికి తోడ్పడుతున్నారని ఆరోపిస్తూ ప్రపంచవ్యాప్తంగా 400 సంస్థలపైనా, వ్యక్తులపైనా ఆంక్షలు విధిస్తున్నట్టు అమెరికా విదేశాంగ శాఖ గురువారం ప్రకటించింది. ఇందులో మన దేశానికి సంబంధించి 19 ప్రైవేటు సంస్థలున్నాయి. ఇంకా ఈ జాబితాలో చైనా, మలేసియా, థాయ్‌లాండ్, తుర్కియే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తదితరాలున్నాయి. ఈ దేశాలన్నీ రష్యాకు ఉపకరణాలు, విడిభాగాలు పంపుతున్నాయనీ, వీటితో ఆయుధాలకు పదునుపెట్టుకుని రష్యా ఉక్రెయిన్‌పై దురాక్రమణ యుద్ధం కొనసాగిస్తోందనీ అమెరికా ఆరోపణ. వీటిల్లో ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, విమాన విడిభాగాలూ ఉన్నాయంటున్నది. పరాయి దేశాలపై ఆంక్షలు విధించేందుకు ఏ దేశానికైనా హక్కుంటుంది. కానీ ఆ దేశాలతో ఉన్న స్నేహసంబంధాలూ, ద్వైపాక్షిక ఒప్పందాలూ వగైరా చూసుకోవటం, అంతకుముందు సంబంధిత దేశాలతో చర్చించటం కనీస మర్యాద. అమెరికా ఎప్పుడూ ఈ మర్యాద పాటించిన దాఖలా లేదు. ఎప్పుడూ స్వీయప్రయోజనాలే పరమావధిగా భావించే అమెరికా తన విదేశాంగ విధాన లక్ష్యాలను నెరవేర్చుకోవటానికి ఆంక్షల్ని ఆయుధంగా మలుచుకోవటం పాత కథే. అయితే ఈమధ్యకాలంలో ఇది బాగా ముదిరిందని ఒక అధ్యయనం చెబుతోంది. దాని ప్రకారం మొదటి ప్రపంచయుద్ధానికీ (1914-18), 2000 సంవత్సరానికీ మధ్య అమెరికా 200కు పైగా ఆంక్షలు విధించిందని తేలింది. చిత్రంగా అటు తర్వాత ఈ రెండు దశాబ్దాలపైగా కాలంలో ఈ ఆంక్షలు తొమ్మిదిరెట్లు పెరిగాయని ఆ అధ్యయనం వివరిస్తోంది. అంటే ఎనిమిది దశాబ్దాల కాలంలో అమెరికా విధించిన ఆంక్షల సంఖ్య చాలా స్వల్పం. జాతీయ భద్రత, విదేశాంగ విధానం, ఆర్థికాంశాలు... ఒకటేమిటి అనేకానేక అంశాల విషయంలో ఈ ఆంక్షల జడి పెరిగిపోయింది. క్యూబా, వెనెజులా, ఇరాన్, ఇరాక్ తదితర దేశాలు ఈ ఆంక్షల పర్యవసానాన్ని ఎక్కువగా ఎదుర్కొంటున్నాయి. అసలు అవతలి దేశంనుంచి ఆశిస్తున్నదేమిటో చెప్పకుండానే వీటిని వినియోగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. సాఫల్య వైఫల్యాలను అమెరికా గమనంలోకి తీసుకుంటున్నదా లేదా అనే సంశయం కూడా లేకపోలేదు. ఎందుకంటే ఈ మొత్తం ఆంక్షలవల్ల నెరవేరిన ప్రయోజనాలు ఆశించిన లక్ష్యాల్లో 34 శాతం దాటవన్నది ఆ అధ్యయన సారాంశం. ఈ ఆంక్షలు వికటించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు ఇరాక్‌లో రసాయన ఆయుధాలున్నాయని ప్రపంచాన్ని నమ్మించి ఆ దేశంపై దండెత్తిన అమెరికా అంతకుముందూ ఆ తర్వాత దాన్ని ఆంక్షల చక్రబంధంలో బంధించింది. అందువల్ల పసిపిల్లలకు పాలడబ్బాలు మొదలుకొని ప్రాణావసరమైన ఔషధాల వరకూ ఎన్నో నిత్యావసరాలు కరువై లక్షలమంది మృత్యువాత పడ్డారు. తాను ఆంక్షలు విధించటంతో సరిపెట్టక మిత్రులైన పాశ్చాత్య దేశాలను కలుపుకోవటం అమెరికా విధానం. అంతా అయినాక, ఇరాక్ పాలకుడు సద్దాం హుస్సేన్ ఉసురు తీశాక అక్కడ రసాయన ఆయుధాలున్నాయనటం పచ్చి అబద్ధమని తేలింది. మరి లక్షలమంది జనం ఉసురు తీసిన పాపం ఎవరిది? ఇరాన్‌లో సరేసరి... అక్కడ తన అనుకూలుడైన ఇరాన్ షా పదవీ భ్రష్టుడైంది మొదలుకొని ఆంక్షల పరంపర కొనసాగిస్తూనే ఉంది. ఇందువల్ల మన దేశం సైతం ఆర్థికంగా ఎంతో నష్టపోవాల్సి వచ్చింది. అందుకే ఈ అర్థరహిత ఆంక్షల్ని దాటుకుని, నష్టం కనిష్ఠ స్థాయిలో ఉండేలా తెలివిగా వ్యవహరించే దేశాల సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. ఉదాహరణకు 2017-2021 మధ్య యూరప్ దేశాలకు రష్యాతో ఉన్న వాణిజ్యం ఉక్రెయిన్ యుద్ధం తర్వాత 5 శాతం తగ్గింది. అదే సమయంలో రష్యాకు ఆర్మేనియా, యూఏఈ, కజఖ్‌స్తాన్, ఉజ్బెకిస్తాన్, హాంకాంగ్‌లతో వాణిజ్యం పెరిగింది. మరోపక్క ఈ దేశాలన్నిటితో యూరప్ దేశాల వాణిజ్యం ఎన్నో రెట్లు పెరిగింది. అంటే రష్యానుంచి కొనుగోలు చేస్తున్న సరుకంతా ఈ దేశాలు యూరప్ దేశాలకు తరలిస్తున్నాయి. ఇక ఆంక్షల ప్రయోజనం ఏం నెరవేరినట్టు? రష్యా నుంచి మన ముడి చమురు దిగుమతులు భారీగా పెరగటం, యూరప్ దేశాలకు శుద్ధిచేసిన చమురునూ, గ్యాస్‌నూ మన దేశం విక్రయించటం ఇటీవలి ముచ్చట.అసలు ఆంక్షల వల్ల ఒరిగేది లేకపోగా నష్టం ఉంటుందని అమెరికా గుర్తించకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. భారత్ మిత్రదేశం. అసలే అమెరికాలో స్థిరపడిన ఖలిస్తానీ వేర్పాటువాద నాయకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర విషయంలో ఇటీవల సంబంధాలు దెబ్బతిన్నాయి. అవి మరింత దిగజారేలా ఆంక్షలకు దిగటం నిజంగా ప్రయోజనాన్ని ఆశించా లేక నాలుగురోజుల్లో జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో గొప్పలు చాటుకోవటానికా అన్నది అర్థంకాని విషయం. ఒకపక్క ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను నిలువరించటం కోసమని తనకు తోచినట్టు చేసుకుపోతున్న అమెరికా... గాజా, వెస్ట్‌బ్యాంక్, లెబనాన్‌లలో రోజూ వందలమందిని హతమారుస్తున్న ఇజ్రాయెల్ విషయంలో ఎందుకు నోరెత్తటం లేదు? తనవరకూ అమలు చేసుకుంటూ పోతానంటే అమెరికా విధించిన ఆంక్షలపై ఎవరికీ పెద్దగా అభ్యంతరం ఉండదు. కానీ అదే పని అందరూ చేయాలని శాసించటం తెలివితక్కువతనం. ఈ ఇంగితజ్ఞానం అమెరికాకు ఎప్పటికి అలవడుతుందో?!

## టీటీడీ నూతన చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన పరిటాల శ్రీరామ్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):ఆంధ్రప్రదేశ్ లోని తిరుమల తిరుపతి దేవస్థానమునకు నూతన చైర్మన్ గా నియమింపబడిన బి ఆర్ నాయుడు ను ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గౌరవపూర్వకంగా వారిని కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ మీ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని, భక్తాదులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని వారిని కోరడం జరిగిందని తెలిపారు. తదుపరి బి.ఆర్ నాయుడు స్పందిస్తూ ఈ చైర్మన్ పదవి ఆ తిరుమల వెంకటేశ్వర స్వామి ఇచ్చిన వీటిని దైవంగా భావిస్తూ అన్ని విధాల తిరుమల తిరుపతి దేవస్థానముల అభివృద్ధికి, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే విధంగా తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా జరిగిన జల్ది పూజ జాతర కార్యక్రమం





ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):పట్టణంలోని నాగుల భావి వీధిలో గల శ్రీ నాగుల బావి గంగమ్మ తల్లి శ్రీ వీర దిమ్మమ్మ శ్రీ భైరవ స్వాముల వారి జల్దీ పూజ జాతర కార్యక్రమం అత్యంత వైభవంగా గుడికట్టు పూజారులు వీర నాగప్ప నాయుడు, పెద్దలు నిర్వహించారు. అనంతరం పూజారి వీర నాగప్ప నాయుడు, పెద్దలు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మాత గోశాల ట్రస్ట్ చైర్మన్ నర్సింహారెడ్డి పాల్గొని గంగపూజను కూడా నిర్వహించారు అని తెలిపారు. ఈనెల 1వ తేదీ రాత్రి 7 గంటలకు యలవ గంప కార్యక్రమంతో ప్రారంభం అయ్యిందని తెలిపారు. అనంతరం రెండవ తేదీ ఉదయం చిన్నూరు రోడ్డు వంకదగ్గర గంగపూజ అత్యంత వైభవంగా నిర్వహించామని తెలిపారు. వందలాదిమంది భక్తాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి సాయంత్రం గ్రామోత్సవ కార్యక్రమాన్ని పట్టణ పురవీధులలో ఊరేగించడం జరిగిందని తెలిపారు. తొలి కార్తీక మాసం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొని గంగపూజలు నిర్వహించారు అని తెలిపారు. అనంతరం చిన్నూరు రోడ్డు వంక దగ్గర అచ్చు ఎత్తుట, గుండు ఎత్తుట అనే కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. తదుపరి మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా అచ్చు ఎత్తుట లో ప్రతిభ కనబరిచిన మొదటి బహుమతిని 10 వేల రూపాయలు,రెండవ బహుమతి 6000 రూపాయలు, మూడవ బహుమతి 3000 రూపాయలు, అదేవిధంగా గుండు ఎత్తుట లో కూడా ప్రతిభ కనపరిచిన మొదటి బహుమతి 6000,రెండవ బహుమతి 4000 రూపాయలు, మూడవ బహుమతి 2000 రూపాయలను ముఖ్య అతిథుల చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, ఆలయ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## జాతీయ సీనియర్ హాకీ పోటీలకు ఎంపికైన ధర్మవరం క్రీడాకారులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 4వతేదీ నుండి 16వ తేదీ వరకు చెన్నైలో జరుగనున్న 14వ పురుషుల జాతీయ సీనియర్ హాకీ పోటీలలో పాల్గొనే హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ధర్మవరం క్రీడాకారులు హరీష్, వెంకటేష్ నాయక్, రాజేష్ ఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బందనాథం సూర్యప్రకాష్ తెలియజేశారు.జూన్ నెలలో ధర్మవరంలో జరిగిన 14వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల టోర్నమెంట్లో శ్రీ సత్యసాయి జిల్లా హాకీ జట్టు రెండవ స్థానం సాధించడం జరిగినది. అందులో ప్రతిభ కనబరిచిన ముగ్గురు క్రీడాకారులు రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారు.అలాగే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రజట్టు కు కోచ్ గా శ్రీ సత్యసాయి జిల్లా క్రీడాప్రాధికార సంస్థ హాకీ కోచ్ ధర్మవరం కు చెందిన ఎస్. హస్సేన్ వ్యవహరించనున్నారు..ఎంపికైన క్రీడాకారులకు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్,హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రటరీ,బంధనాతం సూర్య ప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా గౌరవాధ్యక్షులు. బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్ , హాకీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు బీ.వీ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు, ఉడుముల రామచంద్ర,గౌరీ ప్రసాద్ , మహమ్మద్ అస్లాం, ట్రెజరర్ అంజన్న,జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్, చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్ , సీనియర్ క్రీడాకారులు ఊకా రాఘవేంద్ర, అమునుద్దీన్ , కిరణ్ అభినందనలు తెలియజేశారు.

## కందుకూరు జర్నలిస్టుల అసోసియేషన్ (కే జి ఎ ) నూతన కమిటీ ఎన్నిక





కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):పట్టణంలోని స్వర్ణ ప్యాలస్ లో కందుకూరు జర్నలిస్టుల అసోసియేషన్ (కే జి ఎ ) నూతన కమిటీని 31 మందితో ఏర్పాటు చేయటం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా యర్రమాల నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గౌడ పేరు రాము, గౌరవ ముఖ్య సలహాదారులుగా డాక్టర్ పసుపులేటి పాపారావు, అధ్యక్షులుగా యర్రంశెట్టి ఆనందమోహన్, ఉపాధ్యక్షులుగా బొజ్జ చంద్రమోహన్( కందుకూరు), కళ్యాణ్ ( గుడ్లూరు), పర్రే ప్రసాద్ ( ఉలవపాడు), ప్రభాకర్ (కందుకూరు), వెంగళరావు (వలేటివారిపాలెం), ప్రధాన కార్యదర్శిగా ద్రోణాదుల చైతన్య ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొండాబత్తిన కృష్ణ, సహాయ కార్యదర్సులు గా ద్రోణాదుల సురేష్ (కందుకూరు), సుధాకర్ (గుడ్లూరు), దాసరి శ్రీనివాసులు (ఉలవపాడు) ద్రోణాదుల అజయ్(కందుకూరు), మోహన్ (కందుకూరు), కోశాధికారిగా డాక్టర్ చక్కా కేశవ రావులతో పాటు మారో 14 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు యర్రంశెట్టి ఆనందమోహన్, ద్రోణాదుల చైతన్య లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కందుకూరు జర్నలిస్టు అసోసియేషన్ సొంత ప్రయోజనాలకు తావివ్వకుండా కేవలం జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తుందని వారు తెలిపారు. త్వరలోనే కందుకూరులో ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయటం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల విలేకరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కంపెనీకి 8 మంది ప్రకాశం విద్యార్థులు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్): ఎల్ అండ్ టి అనుబంధ సంస్థ సర్వే అండ్ కనస్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ శనివారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఎనిమిది మంది విద్యార్థులు డిజైన్ ఇంజనీర్లుగా ఎంపికయ్యారని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అందరూ 3 లక్షలకు పైగా వార్షిక వేతనాలకు అర్హత సాధించారన్నారు. సివిల్ బ్రాంచ్ కు చెందిన విద్యార్థులు ఏడుగురు ఎంపికై ప్రకాశంలో ఆ బ్రాంచీ సమర్థతను చాటారని సివిల్ హెచ్.ఓ.డి డాక్టర్ రాఘవ శర్మ, వి.శ్రీనివాస్ రెడ్డి హర్ష వ్యక్తం చేశారు. అలాగే సివిల్ కంపెనీ అయినా తమ విద్యార్థి ఒకరు ఎంపిక కావడం సంతోషంగా ఉందని మెకానికల్ హెచ్.ఓ.డి డాక్టర్ పున్నారావు, కే.కోటయ్యలు పేర్కొన్నారు. కార్పొరేట్ రంగంలో ఉద్యోగ సంక్షోభం ఉన్న తమ విద్యార్థులు అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం కళాశాల నిర్వహణ, ప్రణాళికలే మూల కారణమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్ష వ్యక్తం చేశారు.

## కనకదాసు విగ్రహావిష్కరణ కి మాజీ మంత్రి శంకరనారాయణ ని ఆహ్వానించిన కురువ సంఘం నాయకులు



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ):నవంబర్ 24న గుంతకల్ పట్టణంలో జరిగే కనకదాస విగ్రహావిష్కరణ కు మాజీ మంత్రి మాల గుండ్ల శంకరనారాయణ ను గుంతకల్లు కురవ సంఘం నాయకులు ఆహ్వానించారు. శనివారం పెనుగొండ పట్టణంలోని శంకర నారాయణ కార్యాలయంలో అనంతపురం జిల్లా గుంతకల్ కురువ సంఘం నాయకులు కలిసి గుంతకల్లు పట్టణంలో నవంబర్ 24 వ తేదీన కనకదాస విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు.

## నియోజకవర్గంలోని ప్రధాన రహదారులపై రూ. 2 కోట్లు 90 లక్షలతో పనులు ప్రారంభం

### ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం, నియోజకవర్గం% ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):గత కొన్ని రోజులుగా పట్టణములో ఎటుచూచిన గుంతలు ఉండడంతో ప్రయాణికులకు వాహనాలకు ఎన్నో ఇబ్బందులు కలగడంతో పాటు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని మంత్రికి ప్రజలు సత్య కుమార్ కు తెలియజేశారు.దీంతో మంత్రి సత్తి కుమార్ యాదవ్ గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ అనే కార్యక్రమాన్ని కూడా వారు ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రధాన రహదారులపై రెండు కోట్ల 90 లక్షలతో ఈ గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు కూడా సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తప్పక చేపడతామని మంత్రి భరోసా ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ' కార్యక్రమం భాగంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ధర్మవరం పట్టణంలో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని (సి యన్ బి )ఫంక్షన్ హాల్ వద్ద స్వయంగా ప్రారంభించడం జరిగింది. వైసీపీ పాలనలో రాష్ట్రంలో రోడ్లు ప్రజలకు నరకాన్ని చూపించాయంటూ, ఈ పరిస్థితిని మార్చడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.860 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. వచ్చే జనవరి నాటికి రాష్ట్రంలో ఏ రహదారిపైనా గుంతలు కనిపించకుండా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, అధికారులు చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని మంత్రి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్,పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జార?ండ్‌లో బీజేపీ పరిస్థితి ఎలా ఉందంటే..?



జార?ండ్ రాష్ట్రంలో పాగా వేసేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) దృష్టి సారించింది. గత ఎన్నికల్లో తృటిలో చేజారిన విజయాన్ని ఈసారి ఎలాగైనా చేజిక్కించుకోవాలని విశ్వప్రయత్నాలు చేసింది.అట్టడుగు స్థాయిలో ఉన్న పార్టీ కార్యకర్తలతో సన్నిహిత బంధాన్ని ఏర్పరచుకోవడానికి బీజేపీ ఇప్పటికే తమ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఓటర్లతో ఉన్న సంబంధాలను మెరుగుపరుచుకుంటూనే ,జార?ండ్‌లో స్థానికంగా బలోపేతం కావడానికి ప్రాంతీయ పార్టీలతో పొత్తులను కూడా చురుకుగా కొనసాగిస్తోంది.ఆల్ జార?ండ్ స్టూడెంట్స్ యూనియన్ వంటి భాగస్వాములతో ఈ వ్యూహాత్మక సహకారం మరియు జనతాదళ్ యునైటెడ్ పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేయడానికి బీజేపీ రెడీ అవుతోంది. ముఖ్యంగా ఏజేఎస్‌యూతో పొత్తు పెట్టుకోవడం ద్వారా గత ఎన్నికల్లో బీజేపీ కోల్పోయిన గిరిజన ఓట్లను తిరిగి చేజిక్కించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాంతీయ పార్టీలతో పాలుపంచుకోవడం ద్వారా, బీజేపీ అధికారంలోకి రావాడానికి విశ్వప్రయత్నాలు చేస్తోంది.అధికార జార?ండ్ ముక్తి మోర్చా పార్టీ ఓటు బ్యాంకుపైనే బీజేపీ దృష్టి సారించింది. ఈక్రమంలోనే తమకు కలిసి వచ్చిన బీసీ మంత్రాన్ని జార?ండ్‌లో కూడా ప్రయోగిస్తోంది. జార?ండ్‌లో ఎన్నికల పోరు వేడెక్కుతున్న కొద్దీ, బీజేపీ తమ ప్రణాళికలకు పదును పెడుతోంది. గిరిజన సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మెజార్టీ ఓటర్లు తమవైపు తిప్పుకోవడంలో బీజేపీ విజయవంతం అయింది. ఓటర్లలో పెరుగుతున్న అధికార వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకునే పనిలో బీజేపీ నేతలు నిమగ్నమయ్యారు. మరి జార?ండ్ ప్రజలు ఈసారి బీజేపీకి ఎలాంటి తీర్పు ఇస్తారో చూడాల్సి ఉంది

## కేరళ ఎక్స్‌ప్రెస్ ఢీకొని నలుగురు కార్మికులు మృతి



కేరళలో కార్మికుల జీవితంలో రైలు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. శనివారం షోర్నూర్‌లో కేరళ ఎక్స్‌ప్రెస్ ఢీకొని నలుగురు కార్మికులు మృతి చెందిన ఘటన సంచలనం రేపింది.మృతులను తమిళనాడుకు చెందిన వల్లి, రాణి, లక్ష్మణ్ లుగా గుర్తించారు. మరో గుర్తుతెలియని వ్యక్తికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.రైల్వే స్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న షోరనూర్ వంతెన సమీపంలోని రైల్వే ట్రాక్‌పై చెత్తను తొలగిస్తున్న సమయంలో న్యూఢిల్లీ-తిరువనంతపురం రైలు మధ్యాహ్నం 3.05 గంటలకు కార్మికులను ఢీకొట్టింది. పారిశుద్ధ్య విధుల కోసం రైల్వేతో ఒప్పందం చేసుకున్న కార్మికులు రైలు ఢీకొనడంతో ట్రాక్‌పై నుంచి కిందపడ్డారు. మూడు మృతదేహాలను వెలికి తీయగా, నాల్గవ మృతదేహాన్ని పక్కనే నదిలో పడినట్లు అనుమానిస్తున్నారు. నిందితుడిని గుర్తించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు.

## నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణం: టికెట్ ధరలు ఎంతంటే?



ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులు ఎంతగానో ఎదురుచూస్తున్న నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు బోటు ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. కార్తిక మాసం తొలి రోజున తెలంగాణ పర్యాటక శాఖ ప్రారంభించింది.గత ఐదేళ్లుగా ప్రణాళికలు వేసినప్పటికీ.. నాగార్జున సాగర్‌లో సరైన స్థాయిలో నీరు లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది.ఇటీవల విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా నదిలో భారీగా నీరు వచ్చి చేరింది. దీంతో శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ వరకు గరిష్ట స్థాయిలో నీటి లభ్యత ఉంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ లాంచీ ప్రయాణాన్ని ప్రారంభించింది. దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉండే ఈ ప్రయాణానికి మొదటి రోజు రాష్ట్రంతోపాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు.నాగార్జున సాగర్ నుంచి నందికొండ మీదుగా ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను వీక్షించేలా లాంచీ ప్రయాణానికి శ్రీకారం చుట్టింది తెలంగాణ పర్యాటక శాఖ. మరొక మార్గంలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా పర్యాటకాభివృద్ధి సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది.కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో 120 మంది ప్రయాణించేలా ఏసీ లాంచీని అధికారులు శనివారం ప్రారంభించారు. అక్కడ్నుంచి శ్రీశైలం వరకు 120 కిలోమీటర్ల మేర 7 గంటలపాటు ఈ ప్రయాణం ఉంటుంది. లాంచీ ప్రయాణానికి పెద్దలకు రూ. 2 వేలు, పిల్లలకు రూ. 1600గా టికెట్ ధరలను నిర్ణయించారు.నాగార్జున సాగర్ డ్యాంలో నీటి మట్టం 575 అడుగులు ఉన్నంత వరకు, ప్రయాణికుల రద్దీని బట్టి శ్రీశైలానికి లాంచీలు నడుపుతామని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. పర్యాటకుల డిమాండ్? మేరకు నాగార్జున సాగర్ టూ శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని ప్రారంభించాం. శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవాలయాన్ని దర్శించుకుని రెండో రోజే మళ్లీ సాగర్?కు తిరుగు ప్రయాణం అయ్యేలా ఏర్పాటు చేశామని అధికారులు వెల్లడించారు.

## ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా టీమిండియా స్టార్ ప్లేయర్?



ఐపీఎల్-2025 మెగా వేలానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తమ కెప్టెన్ రిషబ్ పంత్‌ను విడిచిపెట్టిన సంగతి తెలిసిందే. అక్షర్ పటేల్, ట్రిస్టన్ స్టబ్స్, కుల్దీప్ యాదవ్‌లను మాత్రమే ఢిల్లీ రిటైన్ చేసుకుంది.అయితే పంత్‌ను వేలంలోకి విడిచిపెట్టిన ఢిల్లీ క్యాపిటల్స్.. ఇప్పుడు తమ కొత్త కెప్టెన్‌ను వెతికే పనిలో పడింది.ఈ క్రమంలో టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మాజీ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై ఢిల్లీ యాజమాన్యం కన్నేసినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ ఆఖరిలో జరగనున్న మెగా వేలంలో అయ్యర్‌ను ఎలాగైనా సొంతం చేసుకోవాలని సదరు ఫ్రాంచైజీ భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఐపీఎల్-2024లో కేకేఆర్‌ను ఛాంపియన్‌గా నిలిపిన శ్రేయస్‌కు తమ జట్టు పగ్గాలు అప్పగించాలని జీఎంఆర్( గ్రూప్ యోచిస్తున్నట్లు పలు రిపోర్టులు పేర్కొంటున్నాయి.మళ్లీ సొంతగూటికి?కాగా ఢిల్లీ ఫ్రాంచైజీతో శ్రేయస్‌కు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. అయ్యర్ 2015లో ఢిల్లీ ఫ్రాంచైజీ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. అప్పటి ఢిల్లీ డేర్‌డేవిల్స్ అతడిని రూ.2.5 కోట్లకు కొనుగోలు చేసింది. తన అరంగేట్రం నుంచి ఐపీఎల్-2021 వరకు ఢిల్లీ ఆధారిత ఫ్రాంచైజీకే అయ్యర్ ప్రాతినిథ్యం వహించాడు.అంతేకాకుండా మూడు సీజన్ల పాటు ఢిల్లీ కెప్టెన్‌గా కూడా శ్రేయస్ వ్యవహరించాడు. ఐపీఎల్-2020లో అయ్యర్ సారథ్యంలోనే ఢిల్లీ ఫైనల్‌కు చేరింది. ఆ తర్వాత అయ్యర్ తరుచూ గాయాల బారిన పడటంతో ఢిల్లీ యాజమాన్యం ఐపీఎల్-2022 సీజన్ ముందు విడిచిపెట్టింది.ఈ క్రమంలో అయ్యర్ స్థానంలోనే తమ రెగ్యూలర్ కెప్టెన్‌గా రిషబ్‌ను ఢిల్లీ నియమించింది. ఇప్పుడు మళ్లీ రివర్స్‌గా రిషబ్‌ను విడిచిపెట్టి అయ్యర్‌ను తమ సారథిగా నియమించేందుకు ఢిల్లీ క్యాపిటల్స్ సిద్దమైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా ఢిల్లీ పర్స్‌లో ప్రస్తుతం రూ.73 కోట్లు ఉన్నాయి. వేలంలో ఈ భారీ మొత్తాన్ని ఢిల్లీ ఫ్రాంచైజీ ఖర్చుచేయనుంది.

## వాంఖడేలో నాలుగో ఇన్నింగ్స్ ఛేజింగ్ కష్టమా? టీమిండియా గెలుపు ఖాయమేనా?



న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో మొదటి రెండు టెస్టులు ఓడిన టీమిండియా మూడో టెస్ట్‌లో మాత్రం గెలిచే స్థానంలో ఉంది.ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ అవకాశాలను మెరుగపరుచుకోవాలని భావిస్తోంది. ప్రస్తుతం ముంబై వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్‌లో టీమిండియా విజయంపై కన్నేసింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. ప్రస్తుతం న్యూజిలాండ్ 143 పరుగుల ఆధిక్యంలో ఉంది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 235 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 263 పరుగులకు ఆలౌటైంది. కివీస్‌పై స్వల్ప ఆధిక్యాన్ని సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 9 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. ప్రస్తుతానికి 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. మూడో రోజు చివరి బ్యాటర్‌ను కూడా త్వరగా అవుట్ చేసి 150 లోపు లక్ష్యం సాధించాలని టీమిండియా పట్టుదలగా ఉంది. అయితే వాంఖడేలో నాలుగో ఇన్నింగ్స్‌లో ఛేజింగ్ అంత సులభం కాదు.ఇప్పటివరకు వాంఖడేలో అత్యధిక ఛేజింగ్ 163 పరుగులు మాత్రమే. ఆ రికార్డు కూడా దక్షిణాఫ్రికా పేరిట ఉంది. 2000లో భారత్ నిర్దేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని 63 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. అలాగే 1980లో భారత్ నిర్దేశించిన 96 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ జట్టు ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా ఛేదించింది. ఇక, ఇదే వేదికలో 1984లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో గెలిచింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 48 పరుగుల లక్ష్యాన్ని భారత్ రెండు వికెట్లు కోల్పోయి 15.1 ఓవర్లలో ఛేదించింది. ఏదేమైనా న్యూజిలాండ్‌ను 180 పరుగుల లోపు ఆలౌట్ చేసి.. టీమిండియా బ్యాటర్లు నెమ్మదిగా వికెట్లు కాపాడుకుంటూ ఆడితేనే విజయం సాధ్యమవుతుంది.